నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 27 జూన్ 2025 13 పేజీలు

## మాదక ద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా
# పోరాడటానికి అవగాహన కార్యక్రమాలు

**- కరీంనగర్‌లో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

**- మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ**




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాడటానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని కరీంనగర్‌లో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం అన్నారు.గురువారం అంతర్జాతీయ (మిగతా 2లో)






## పెద్దపల్లి ఆర్టిఏ కార్యాలయంపై
# ఏసీబి మెరుపు దాడి...

**- ఉదయం నుండి రాత్రి వరకు సోదాలు.**

**- రూ.60,450 నగదు, పలు ఫైళ్లను స్వాధీనపరుచుకున్న అధికారులు..**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అవినీతి నిరోధక శాఖ ఆర్టిఏ ఆఫీసులపై గురువారం మెరుపు దాడి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 18 రవాణా శాఖ కార్యాలయాలపై ఆకస్మిక దాడులు చేశారు ఎసిబి అధికారులు. పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం నుండి రాత్రి వరకు సోదాలు నిర్వహించారు.డిటిఓ, ఎంవిఐ కార్యాలయాలను తమ ఆధీనంలోకి తీసుకొని పలు రికార్డులను పరిశీలించారు. జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి, వెహికల్ ఇన్స్పెక్టర్లతోపాటు, పలువురు సిబ్బందిని, ఏజెంట్లను, ఇద్దరు డ్రైవర్లను విచారించి వారి వద్ద నుండి రికార్డు లేకుండా ఉన్న 60,450 రూపాయలను అధికారులు స్వాధీనపరచుకున్నారు.గత కొన్ని (మిగతా 2లో)

## విద్యార్థులకు చదవడంపై
# నిత్యం అభ్యాసన చేయించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య తంగళ్లపల్లి**

విద్యార్థులతో చదవడం పై నిత్యం అభ్యాసన (ప్రాక్టీస్) చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. తంగళ్ళపల్లి మండలం మండెపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడీలో చిన్నారులకు సంబంధించిన అన్ని వివరాల రిజిస్టర్‌లు సక్రమంగా (మిగతా 2లో)



## ఓటర్ లిస్ట్ నుండి
# మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు పేరు తొలగింపు

**- సంగీత నిలయానికి నోటీస్ అతికించిన అధికారులు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు పేరును ఓటర్ లిస్టు నుండి అధికారులు తొలగించారు. ఈ మేరకు సంగీత నిలయానికి గురువారం అధికారులు నోటీసును అతికించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే, జులై 02, 2025 తేదీ లోపు తగిన ఆధారాలతో సమర్పించాలని లేఖలో పేర్కొన్నారు.



## టెంపుల్ సిటీగా వేములవాడ
# పట్టణ అభివృద్ధికి కృషి

**- దుకాణాలు కోల్పోతున్న వారికి ప్రభుత్వం ప్రత్యేక ఆలోచనలు చేస్తుంది**

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని 13,14,15,16 వార్డుల్లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్లు, సీసీ కల్వర్టుల నిర్మాణనికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా ముందుకు పోతున్నామని తెలిపారు. వేములవాడ పట్టణంలో 34 కుల సంఘ భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని, బహుశా వేములవాడ పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున కుల సంఘాలకు నిధులు ఎవరు కూడా ఇవ్వలేదని తెలిపారు. సంతోష్ నగర్‌లో (మిగతా 2లో)



## మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాడటానికి అవగాహన కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని (ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం) పురస్కరించుకుని, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆధ్వర్యంలో 2 కిలోమీటర్ల మేర ర్యాలీని నిర్వహించారు. . ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించగా, కరీంనగర్ కలెక్టరేట్ నుండి ప్రారంభమై, ప్రతిమ మల్టీప్లెక్స్ జంక్షన్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది.ర్యాలీ అనంతరం, కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ సెంటర్ నందు "సే నో టు డ్రగ్ – సే ఎస్ టు లైఫ్" (SAY NO TO DRUG - SAY YES TO LIFE%) అనే నినాదంతో ఒక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ముఖ్యంగా యువత, విద్యార్థులలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి, పోరాడటానికి ప్రభావవంతమైన అవగాహన కార్యక్రమాలు, ప్రజాభాగస్వామ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్ 20, 2025 నుండి జూన్ 26, 2025 వరకు అవగాహన వారం నిర్వహిస్తున్నందున, కరీంనగర్ కమిషనరేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ప్రచారం, కార్యక్రమాలను చేపట్టామన్నారు.ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా, హైదరాబాద్‌లోని TGANB డైరెక్టర్ రాష్ట్రవ్యాప్తంగా పలు సూచనలు చేశారు. ఈ సంవత్సరం ప్రపంచ మాదకద్రవ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, TGANB విద్యా శాఖ, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు & ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత విభాగం (DEPWD SC , TGP), తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK) సహకారంతో "నషా ముక్త్ భారత్ అభియాన్ (NMBA) కింద రాష్ట్రవ్యాప్త కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది. ఈ సందర్భంగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వాములై, డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులంతా ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రూరల్ ఏసీపీ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్,%జూూూ% సెక్రటరీ కె.వెంకటేశ్,డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్, ఏసీపీలు వెంకటస్వామి (టౌన్), విజయ్ కుమార్ (సీసీఆర్బి), ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జీవితాన్ని చీకట్లో మగ్గించవద్దు

### - మత్తు పదార్థాలకు బానిస కావద్దు - లక్ష్యాన్ని ఉద్దేశించుకుని ముందుకు సాగాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మత్తు పదార్థాలకు బానిసలు మారి జీవితాన్ని చీకటి గదిలో ముగించవద్దని, యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య, ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తున్న కొంతమంది విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడడం బాధాకరమని అన్నారు. కష్టపడి చదివి, ఎంతోమందితో పోటీపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, మంచి భవిష్యత్తు ఉన్న అలాంటి విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడటం శోచనీయమని అన్నారు. జీవితంలో ఎన్నో సమస్యలు, ఒడిదుడుకులు వస్తాయని, ప్రతి సమస్యకు పరిష్కార మార్గం కూడా ఉంటుందని అన్నారు. డ్రగ్స్ బారిన పడటం వారి జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం కుటుంబాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. ఒకసారి మత్తు బారిన పడినవారు బయటపడడం తేలికైన విషయం కాదని, జీవితాన్ని నాశనం చేసే వరకు వదలదని అన్నారు. చెడు వ్యసనాలను, చెడు మార్గాలు చూపే స్నేహితులను తక్షణమే వదిలేయాలని సూచించారు. మంచి స్నేహితులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సంతోషాన్ని పొందాలని సూచించారు. ధ్యానం, యోగా వంటివి అలవర్చుకోవాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిరోధానికి డ్రగ్ డిటెక్షన్ కిట్లను ఉపయోగించి తనిఖీలు చేస్తున్నామని అన్నారు. డగ్స్ తీసుకున్నట్టు తెలిస్తే చట్ట ప్రకారం శిక్షార్హుల వుతారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కళాశాల స్థాయిలో విద్యార్థులు ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటైన వారిలో మనసు, శరీరం అధీనంలో ఉండవని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని పిల్లలను కాలేజీలకు పంపిస్తున్నారని, వారి ఆశలు వమ్ము చేయవద్దని తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు మత్తుకు బానిస అవడం




దారుణమైన విషయమని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై డి. ఎల్. ఎస్. ఏ ఆధ్వర్యంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ ఇండియాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ మాఫియాను ఉక్కు పాదంతో అణిచివేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నివారణకు అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనంతరం డ్రగ్స్ నిరోధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ నిరోధంపై నిర్వహించిన పెయింటింగ్స్ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సి.డబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటె ండెంట్ శ్రీనివాస్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఎన్. వై. కే కోఆర్డినేటర్ రాంబాబు, వైస్ ప్రిన్సిపల్ చేతన్ శర్మ, నషా ముక్త్ భారత్ కమిటీ మెంబర్ కేశవరెడ్డి, సూపరింటెండెంట్ వీరారెడ్డి పాల్గొన్నారు.




## నేటి సాక్షి క్రైమ్ రిపోర్టర్‌తో పాటు మరో ఇద్దరి పై కేసు నమోదు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన తడిగొప్పు ల ప్రశాంత్ డబ్బులు డిమాండ్ చేసిన సంఘటనలో కేసు నమోదు చేసినట్లు గురువారం ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.... వీణవంక మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన సంగ ప్రతాప్ తన పొలం ప్రక్కన గల కుంట నుండి వ్యవసాయ భూమిలో కి మట్టిని తరలిస్తున్న సమయములో కనపర్తి గ్రామానికి చెందిన క్రైమ్ రిపోర్టర్ ప్రశాంత్ తో పాటు అదే గ్రామానికి చెందిన వోద్నాల కిరణ్, చిలువేరు కుమార స్వామి లు పొలము లో కి మట్టిని తరలిస్తున్నందుకు ప్రశాంత్ ను ఐదు వేల రూపాయలు ఇవ్వాలని లేకపోతే తహశీల్దార్ కార్యాలయానికి ఫోన్ చేస్తానని నడముతో ప్రతాప్ ఒప్పుకోకపోవడంతో నేను నేటి సాక్షి క్రైమ్ రిపోర్టర్ ను న్యూస్ పేపర్ లో వేయించి, నీ మీద తప్పుడు కేసులు పెట్టి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని నన్ను బెదిరించి భయభ్రాంతులకు గురిచేశాడని ప్రశాంత్ ఫిర్యాదు మేరకు పై ముగ్గురి పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

## పెద్దపల్లి ఆర్టీఏ కార్యాలయం పై ఏసీబి మెరుపు దాడి..

(మొదటి పేజీ తరువాయి)

రోజులుగా ఆర్టీఏ ఆఫీసులో ఏజెంట్ల ఆగడాలు శృతిమించుతున్నట్లు అధికారులకు ఫిర్యాదులు రావడంతో కార్యాలయాల్లో ఏజెంట్ల ద్వారా జరిగే అవినీతిపై ఏసీబీ అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టి దాడులు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఆర్టీఏ ఆఫీసులలో ఏజెంట్ల వ్యవస్థ రద్దు చేసినప్పటికీ గురువారం ఏసీబీ అధికారులు పెద్దపెల్లి రవాణాశాఖ కార్యాలయంలో ఆకస్మికంగా దాడి చేసిన సమయంలో అక్కడే ఉన్న ఏజెంట్లను, డ్రైవర్లను అదుపులోకి తీసుకొని లోతుగా విచారిస్తున్నారు.విచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదికను అందజేసి, పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## టెంపుల్ సిటీగా వేములవాడ పట్టణ అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు బతుకమ్మ తెప్ప నిర్మాణం చేపట్టవాల్సిందిగా కోరగా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. గతంలో మంచినీటి సరఫరా కోసం ఇదే కాలనీలో 15 కోట్లతో మంచి నీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వేములవాడ పట్టణంలో రాజన్న ఆలయ అభివృద్ధి రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు వెడల్పులో కొంత మందికి ఇబ్బంది కలుగుతుందని దాని పట్ల బాధ ఉందని అన్నారు. రోడ్డు వెడల్పు ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న కార్యక్రమం కాబట్టి నిర్వాసితులతో మాట్లాడి ముందుకూ పోవడం జరిగిందన్నారు. దుకాణాలు కోల్పోతున్న వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆలోచనలు చేస్తుందనీ పేర్కొన్నారు. త్వరలోనే రాజన్న ఆలయ అభివృద్ధికి 76 కోట్లతో టెండర్ కానున్నట్లు తెలిపారు. పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్న ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో ఏ ఎన్నిక వచ్చిన మీ మద్దతు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అందజేయాలని పిలుపునిచ్చారు. అందరి ఆలోచనలకు అనుగుణంగా వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలిపారు.

## విద్యార్థులకు చదవడం పై నిత్యం అభ్యాసన చేయించాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తూ, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు.పాఠ్య పుస్తకాలను చదివించి, విద్యార్థుల సామర్థ్యాలను,విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న తీరును , వంటకాలను పరిశీలించారు.తొమ్మిది,పదో తరగతి విద్యార్థులకు గణితం,భౌతిక శాస్త్రం బోధించి, ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. గ్యాస్ సిలిండర్ మీద వంట తయారు చేయాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు చదవడం బాగా ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. పాఠశాలలోనే కాకుండా ఇంటి వద్ద కూడా చదవడం ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులతో పేర్కొన్నారు.చదవడం, రాయడం పై ప్రత్యేకంగా దృష్టి సారించి, విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దానికి అనుగుణంగా చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని గూడ్స్ ఆటో ట్రాలీ ఢీ

### - ఇద్దరికి తీవ్ర గాయాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రములోని బస్టాండ్ సమీపములో గురువారం ద్విచక్ర వాహనాన్ని గూడ్స్ ఆటో ట్రాలీ ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.... వీణవంక మండలము బేతిగల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోరె సారయ్య అదే గ్రామానికి చెందిన శ్రీరామ్ సంపత్ తో తన వాహనము మండల కేంద్రానికి వస్తుండగా వీణవంక బస్ స్టేషన్ సమీపములో వీణవంక మండల కేంద్రానికి ఆటో ట్రాలీ డ్రైవర్ దాసారపు కుమార్ వెనుకకు తీస్తుండగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న గ్రామస్థులు వాహనంలో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీని పై ఎస్ఐ తిరుపతి ని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# డ్రగ్స్‌కి నో చెప్పండి-ఆరోగ్యమే అసలైన సంపద

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి. గితే

**సూర్య సిరిసిల్ల టౌన్**







విద్యార్థులు,యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు.యాంటీ డ్రగ్ డే సందర్భంగా మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ మహేష్ బి గితే,విద్యార్థులు,పోలీస్ అధికారులతో కలిసి గురువారం సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ నుంచి పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు.ప్రజలను ఆకట్టుకుంటూ ఆలోచింపచేసేలా ఉన్న గంజాయి రహిత సమాజం-మనందరిదీ బాధ్యత,డ్రగ్స్‌కి నో చెప్పండి. ఆరోగ్యమే అసలైన సంపద వంటి ప్లకార్డ్స్,నినాదాలు చేశారు.డ్రగ్స్,గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్,ఎస్పీ ప్రజలు, యువతకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ విద్యార్థులు,యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి పక్కా ప్రణాళిక ప్రకారం చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.డ్రగ్స్‌ను వినియోగించి సమాజా నికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని పేర్కొన్నారు.డ్రగ్స్‌వినియోగంతో మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతింటాయని, ఆరోగ్యం క్షీణిస్తుందని వివరిం చారు.డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుం డా మానసిక ఇబ్బందులు,సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కలిగిఉండి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ విద్యార్థులు, యువత తమ పరిసరాలు,విద్యాలయాలు ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా తరలించనా తమకు సమాచారం ఇవ్వాలని సూచించా రు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజంతో మన రాష్ట్రం,దేశం ఉన్నతంగా ఉంటుందని పేర్కొనారు.విద్యార్థులు యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్ సోల్జర్గా మారాలని ఆకాంక్షించారు.యాంటీ డ్రగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన ఇతర పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు, పతకాలను కలెక్టర్, ఎస్పి తదితరులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులు అంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఫంక్షన్ హాల్ ఆవరణలో వివిధ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పరిశీలించారు.విద్యార్థులు గీసిన చిత్రాలు.. తయారు చేసిన పెయింటింగ్‌లను చూసి కలెక్టర్, ఎస్పీ వారిని అభినందించారు. అనంతరం యాంటీ డ్రగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై యాంటీ డ్రగ్ సోల్జర్‌గా కలెక్టర్, ఎస్పీ, అధికారులు, విద్యార్థులు సంత కాలు చేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సి.ఐలు కృష్ణ,మొగిలి, శ్రీనివాస్,వీరప్రసాద్, శ్రీనివాస్, నతేష్,మధుకర్, నాగేశ్వర రావు,ఆర్.ఐలు రమేష్,మధుకర్, యాదగిరి, ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







## నిరుపేద కుటుంబానికి చేయూత

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన బాబు-పర్వీన్‌ల కూతురు అయేషా వివాహం సందర్భంగా 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు 25 కిలోల బియ్యం అందించి నూతన వధువుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వధువు బంధువులు ఫారుఖ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, ఎర్రం మల్లయ్య, కొక్కుల నర్సయ్య,ఆడెపు కృష్ణ,గోక లక్ష్మిరాజాం, కోడూరి మల్లేశం,గోక సురేష్,గోక భాస్కర్,వోడ్నాల అనిల్,కొండి రాజు,వధువు బంధువులు పాల్గొన్నారు.

## రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలంలోని నరసింహుల పల్లె,బద్దెనపల్లి, తంగల్లపల్లి గ్రామాల్లో రూ.4 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మల్లేశం,శ్రీకాంత్, మీరాల శ్రీనివాస్ మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గొర్రె మృతి...

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం సాయంత్రం విద్యుత్ షాకుతో గొర్రె మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరి జీడి దేవయ్య గొర్రెలను రోజు మాదిరిగా మేతకు తీసుకువెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా గాయత్రి ఫంక్షన్ హాల్ సమీపాన గురువారం సాయంత్రం విద్యుత్ స్తంభం పక్కనే విద్యుత్ వైరు తెగి కింద పడడంతో అటుగా వెళ్లిన గొర్రె విద్యుత్ షాక్కు గురై మృతి చెందింది. చనిపోయిన గొర్రె విలువ సుమారు రూ.10 వేల వరకు ఉంటుందని తమను ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల కాపరి జీడి దేవయ్య కోరారు.

## మాదక ద్రవ్యాల వాడకంపై విద్యార్థులకు అవగాహన

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పి.నీరజ ఆదేశాల మేరకు బుధవారం రాధిక జైస్వాల్ సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ,జిల్లా న్యాయ సేవాదికర సంస్థ సిరిసిల్ల పట్టణంలోని నెహ్రునగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం ద్వారా ఏర్పడు అనర్థాలు,మత్తు ద్వారా చేస్తున్న తప్పులకు పడేటటువంటి శిక్షల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల న్యాయవాద సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస రావు,లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్,ఆడెపు వేణు, సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మల్లేష్ యాదవ్,రిజర్వ్ ఎస్సై సాయి కిరణ్,పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు నాగుల భాగ్యరేఖ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## జులై 9న సార్వాత్రిక సమ్మెకు తరలిరండి

**సూర్య సిరిసిల్ల టౌన్**




జులై 9 న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వాత్రిక సమ్మె యొక్క సన్నాహక సమావేశం రాజన్న సిరిసిల్ల జిల్లా,ఏఐటీయూసీ భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర ఉద్యమం ఒక వైపు,కార్మిక హక్కులు ఒక వైపు పోరాటాలు చేసి బ్రిటిష్ వారితో కొట్లాడి సాధించుకోన్న హక్కులను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాల నుండి 29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి,విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు,స్వదేశీ బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా సహజ సంపదను దోచిపెట్టడానికి చేస్తుందని,కనిస వేతన చట్టం,8 గంటల పని విధానం,సమ్మె హక్కు,సంఘం పెట్టుకొనే హక్కులు లేకుండా చేస్తుందని దీనిని నిరసిస్తూ జులై 9 న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వాత్రిక సమ్మెను అంగన్వాడీలు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు,పవర్ లూం,హమాలి,సివిల్ సప్లైహమాలి,మిడ్డే మీల్స్, స్కావేంజెర్స్,అటెండెర్స్,భవన నిర్మాణ,బీడీ కార్మికులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు,మిడ్డే మీల్స్ మీసం లక్ష్మన్,సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, అన్నల్దాస్ గణేష్,బిఆర్ టియు పట్టణ అధ్యక్షులు పోరండ్ల రమేష్, ఏఐఎఫ్టియు న్యూ సోమిశెట్టి దశరదం,టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జిందం ప్రసాద్,ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఎన్నికల నగారా

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలకు తెరలేపింది. పట్టణ పద్మశాలి ప్రముఖుల సమక్షంలో పట్టణ పద్మశాలి,యువజన సంఘం, మహిళా సంఘాలకు ఎన్నికల తేదీలను ఖరారు చేశారు.ఆరు సంవత్సరాల విరామం తర్వాత ఎట్టకేలకు సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలకు నగారా మ్రోగింది.గురువారం సిరిసిల్ల పద్మశాలి కళ్యాణ భవనంలో పట్టణ పద్మశాలి ప్రముఖుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని దృఢ సంకల్పంతో ఎన్నికల తేదీలను ప్రకటించారు. ఏకకాలంలో పట్టణ పద్మశాలి సంఘానికి అనుబంధంగా ఉన్న యువజన సంఘం, మహిళా సంఘాలకు ఎన్నికల నిర్వహించేందుకు కసరత్తును ప్రారంభించారు.ఈ మేరకు పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు జులై 27 ఆదివారం రోజున నిర్వహించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆగస్టు 10న పద్మశాలి యువజన సంఘం, ఆగస్టు 17న మహిళ సంఘం ఎన్నికలు నిర్వహించాలని సభ్యులందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి మండల సత్యం, మహిళా అధ్యక్షురాలు కామునీ వనిత, యువజన సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి పూర్ణచందర్, పట్టణ ప్రముఖులు గూడూరు ప్రవీణ్, జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, ఆడెపు రవీందర్, గుడ్ల బాల కిషన్, దిడ్డి రాజు, ఆడేపు చంద్రకళ, నాగుల శ్రీనివాస్, ఆడెపు సుదర్శన్, అన్నల్దాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాల నిర్మూలన

### - జిల్లా కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్ములన అవగాహన ర్యాలీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అందరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాల నిర్మూలన సాధ్యం అవుతుందని కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. గురువారం ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రం లోని మున్సిపల్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ మున్సిపల్ పార్క్ నుండి మినీ స్టేడియం వరకు నిర్వహించడం జరిగింది. మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి,యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



సమాజంలో జరుగుతున్న చాలావరకు నేరాలు మత్తు పదార్థాలకు బానిస అయిన వారు చేసినవే అని మత్తు పదార్థాలు ఉపయోగించడం ద్వారా యువత తమ యొక్క ఉజ్వల భవిష్యత్తుని కోల్పోతున్నారని యుక్త వయసులో తెలిసి తెలియక వివిధ ప్రభావాల వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకాశం ఉంట్టుందని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత బానిస కావద్దు–బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దుని జిల్లా యువతకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ కళాబృందం జిల్లా లో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యల నిర్ములనపై అవగాహన ర్యాలీ

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని పోలీస్ శాఖ,విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం అక్కడి నుండి స్థానిక అంగడి బజార్ మీదుగా పాఠశాల వరకు నిర్వహించడం జరిగింది.మత్తుపదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సందీప్ మాట్లాడుతూ ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవంను పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దనీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ప్రభుత్వ నిషేధిత గంజాయి మత్తు పదార్థాలు వినియోగించే వారిపై విక్రయించే వారిపై కఠిన చర్యలు



తీసుకోబడతాయని అన్నారు.మండల వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై యువతకు, పాఠశాల,విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని,తెలిపారు.ప్రధానోపాధ్యాయురాలు ఏ విజయేంద్ర మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు ఉపయోగించడం ద్వారా యువత తమ యొక్క ఉజ్వల భవిష్యత్తుని కోల్పోతున్నారని యుక్త వయసులో తెలిసి తెలియక వివిధ ప్రభావాల వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకాశం ఉంట్టుందని మంచి అలవాట్ల ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి ఎదగగాలుగుతారని అన్నారు డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడపకుండా నిరోధించండి

**- ఎస్సై కిరణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**



మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు నిరోధించి వారి భవిష్యత్తును రక్షించడంలో భాగస్వాములు కావాలని ఎస్సై కిరణ్ కుమార్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో పరిధిలో మైన డ్రైవింగ్ ఘటన పెరుగుతున్న సందర్భంగా గురువారం డ్రైవింగ్ చేస్తున్న మైనర్లు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలు నిండక ముందే వాహనాలు నడిపించడమూ చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రుల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లి దండ్రులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనం ఇచ్చిన వాహనం ఓనర్పై కూడా కేసు నమోదు చేస్తామన్నారు.

## గ్రేడ్ వన్ గ్రేడ్ 2 సూపర్వైజర్స్ జిల్లా యూనియన్ కమిటీ నియామకం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలోని ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ గ్రేడ్ వన్ గ్రేడ్ 2 సూపర్వైజర్స్ జగిత్యాల జిల్లా యూనియన్ కమిటీ నియామకం కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ జిల్లా కమిటీ నియామకంలో అధ్యక్షురాలు మమత, ఉపాధ్యక్షురాలు శైలజ, కార్యదర్శి రాజశ్రీ, సంయుక్త కార్యదర్శి రాధిక, కోశాధికారి పవిత్ర, ప్రోగ్రాం ఆర్గనైజర్స్ లత, ఉమా, సహాయ కోశాధికారి భాగ్యలక్ష్మి, ఈసీ మెంబర్స్ సుధారాణి, కుసుమ, షమీం సుల్తానా, స్వరూపారాణి, ప్రతిభ లను జగిత్యాల జిల్లా యూనియన్ మెంబర్స్గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మర్యా దపూర్వకంగా అసోసియేషన్ సభ్యులు డిడబ్ల్యూ,పిడి నరేషను కలిసినారు. అనంతరం డిడబ్ల్యూ నరేష్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభి నందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల గ్రేడ్ వన్, గ్రేడ్ 2 సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు నిర్మూలించడంలో విద్యార్థులు ముందు ఉండాలి

**- సీఐ ఎ నరసింహారెడ్డి**

**సూర్య ఎండపల్లి (వెల్గటూర్)**




జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్(ఐపీఎస్) ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించు కొని వెల్గటూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో గురువారం మోడల్ స్కూల్ కుమ్మరిపల్లి విద్యార్థులతో కలసి స్కూల్ నుండి వెల్గటూర్ అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.రాం నరసింహ రెడ్డి, పాల్గొన్నారు, విద్యార్థులతో కలసి అవ గాహన కలిపించే ప్లకార్డ్స్ ప్రదర్శించి తర్వాత సిఐ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి,మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది. ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్ లాంటి వాటి పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెల్గటూర్ ఇంచార్జి సబ్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీధర్ రెడ్డి, ప్రొహిబిషనరీ సబ్ ఇన్స్పెక్టర్ సతీశ్,వెల్గటూర్ పోలీస్ సిబ్బంది,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిలాసఫీ అవార్డు సాధించిన ప్రత్యూష

**సూర్య పెగడపల్లి**



పట్టుదల ఉంటే ఏదైనా సాధించ వచ్చునని డిగ్రీ లెక్చరర్ బేతు ప్రత్యూష నిరూపించింది. మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన కొమాకుల రాజు, భార్య బేతు ప్రత్యూష తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల మెదక్ డిగ్రీ ఎకనామిక్స్ లెక్చరర్గా పనిచేస్తూ, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి స్టడీ ఆన్ ఆసరా పెన్షన్స్ స్కీమ్ ఇన్ తెలంగాణ అంశం పై పరిశోధనా చేసి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డ్ సాధించింది. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో ఇంటిగ్రేటెడ్ పీజీ చదివిన ప్రత్యూష, 2019 లో డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం సాధించి, ఉద్యోగం చేస్తూనే తన పరిశోధనను పూర్తి చేసి పీహెచ్డీ అవార్డ్ కు అర్హత సాధించడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని అన్నారు. అవార్డు సాధించడం పట్ల బతిక పల్లి గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మాదక ద్రవ్యాలతో జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దు

**సూర్య కోరుట్ల రూరల్**



అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా ఈరోజు జడ్పీ హైస్కూల్ పైడిమడుగు గ్రామంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులచే అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.ఆనంద్ మాట్లాడుతూ, డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు డ్రగ్స్కి నో చెప్పండి అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని ఈ సందర్భంగా కోరారు. డ్రగ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిరోధకంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు మత్తు పదార్థాలు ముప్పు

**- విద్యార్థులతో ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మత్తు పదార్థాలు తీవ్ర ప్రమాదకారిగా పరిణమించాయని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో



ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు. తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



# మానవత్వానికి మరో పేరు హెల్పింగ్ హాండ్స్

**-కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మానవత్వానికి మరో పేరు కమాన్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. గురువారం కమాన్ పూర్ మండల కేంద్రం చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న నగునూరి అనిల్ కి హెల్పింగ్ హ్యాండ్స్ రూ. 1,65,300/రూపాయలు అందజేశారు.మండల కేంద్రానికి చెందిన నగునూరి అనిల్ కి అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చేరగా, మెదడులో రక్తం గడ్డ కట్టినదని చికిత్స నిమిత్తం 4 లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతుంది అని వైద్యులు చెప్పారు. ఇ ప్పటికే 2 లక్షల రూపాయల వరకు అప్పు చేసి వైద్యం చేయించిన అనిల్ తల్లిదండ్రులు చేశారని ఎస్ఐ అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు, ఇటువంటి ఆపత్కాల పరిస్థితుల్లో వారు హెల్పింగ్ హ్యాండ్స్ సహాయం కోరగా, అధ్యక్షుడు నారగోని సతీష్ ఆధ్వర్యంలో మనిషికి మనిషి సాయంగా మానవత్వాన్ని బ్రతికించండి అంటూ.. .సభ్యులంతా కలిసి జమ చేసిన రూపాయలు



1,65,300/-, లయన్స్ క్లబ్ కమాన్ పూర్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి ,కమాన్ పూర్ ఎస్ఐ ప్రసాద్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ మాట్లాడుతూ అనిల్ వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించిన వారికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు దాతలు ముందుకు రావాలని, ఇకపై సాయం అందించే వారు అనిల్ తండ్రి నగునూరి నర్సన్న ఫోన్ పే నంబర్ 9502929402 కి పంపించగలరని కోరారు. ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనియమని, ఇలాంటి మంచి పనులు మునుముందు మరిన్ని చేయాలని వారి ఆకాంక్షను తెలియజేశారు. సాన రామకృష్ణారెడ్డి రెడ్డి మాట్లాడుతూ... పది, యాభై, వంద, ఇలా పదిమందిని ఒక్క చోట చేర్చి, ఇంత పెద్ద మొత్తంలో బాధితులకు అండగా నిలుస్తున్న హెల్పింగ్ సభ్యుల కృషి గొప్పదని, వారికి తమ వంతు సాయం ఎల్లవేళలా ఇలాగే కొనసాగుతుంది అని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, అనవేన లక్ష్మీరాజం, ఎస్సై ప్రసాద్ ,జబ్బర్ ఖాన్ ,మెడగోని విజయ్, మల్యాల విజయ్, సయ్యద్ జాకీర్, బండ సాయి శంకర్, గాదె బాలు, కోలేటి శివ, గీసగోని శ్రీనివాస్ , మల్యాల రమేష్, బుర్ర రాజు ,నారగోని ప్రశాంత్, కోలేటి మహేష్,నల్లవెల్లి ఈశ్వర్, ఆరెల్లి శంకర్, బుర్ర సిద్ధార్థ్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లా లక్ష్యంగా మంథనిలో యాంటీ డ్రగ్ డే 2కె రన్

**సూర్య మంథని**

అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని సర్కిల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన 2కె రన్ మంథని పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,గోదావరిఖని ఎసిపి ఎం. రమేష్ మరియు ఇతర పోలీస్ అధికారులతో కలిసి జెండా ఊపి రన్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మరియు దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతు,దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్ధాలకు బానిసలై వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు




బానిసలై అనారోగ్యం పాలవుతు, బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా, ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తు, చేతులారా తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, దానికోసమే ముందుగానే మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు. యాంటీ డ్రగ్ డే వారోత్సవాలలో భాగంగా కాకుండా పెద్దపల్లి జిల్లా డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చే వరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావితరాలకు డ్రగ్ ఫ్రీ సమాజాన్ని అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించిన, అక్రమ రవాణా చేసిన, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే పోలీస్ కు సమాచారం అందించాలని సూచించారు.ఈ ర్యాలీలో పాల్గొన్న విధ్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. హాజరైయన యువత ,ప్రజలు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థుల తో నోటు డ్రగ్, ఎస్ టూ లైఫ్ అనే నినాదంతోప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమలో మంథని సీఐ రాజు, గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాదరావు, రామగిరి ఎస్సై శ్రీనివాస్, దివ్య, మంథని ఎస్ఐ రమేష్, ముత్తారం ఎస్సై నరేష్, యువత, స్థానిక ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ శివ ప్రసాద్ కు సన్మానం

**కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన మండల సూర్య దినపత్రిక సీనియర్ జర్నలిస్టు బాలే శివప్రసాద్ ను స్థానిక నాయకులు పలువురు గురువారం శాలువాతో సన్మానించారు. టి యు డబ్ల్యూ జె జిల్లా కమిటీ ఎన్నికల్లో ఇటీవల శివ ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శివప్రసాద్ స్వగ్రామం గంగా రం గ్రామానికి చెందిన పలువురు నాయకులు శాలువాతో సత్కరించి అభిన ందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేసే జర్నలిస్టు వృత్తి సమాజంలో ఉన్నత మైనదని, దానికి వెలకట్టలేమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువత నాయకులు మేడి అశోక్ గౌడ్, మత్స్య సహకార సంఘం మాజీ జిల్లా డైరెక్టర్ రేకుల రఘు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, గంగారం మాజీ ఉపసర్పంచ్ గుడ్ల సంపత్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం, స్థానిక రేషన్ డీలర్ ముదురుకోళ్ల సదయ్య, గరిగంటి మల్లయ్య, ముంజాల రాజమల్లు, నూనె అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా తిప్పరాజు రమేష్

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా తిప్పరాజు రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన మమ్మద్ నియాజ్ బదిలీపై వెళ్లడంతో మీరుపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి పదోన్నతి పై సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మున్సిపల్ ప్రత్యేక అధికారిని అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ల సహకారంతో మున్సిపల్ లోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని రమేష్ తెలిపారు. బాధ్యతలు స్వీకరి ంచిన కమిష నర్ రమేష్ కు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చా లు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాల బాలికలకు చదరంగం పోటీలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఈనెల 29 న ఆదివారం పెద్దపెల్లి జిల్లా చదరంగ సమాఖ్య, గాయత్రి విద్యానికేతన్ వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా స్థాయి అండర్- 15 వయసుగల బాల బాలికలకు గాయత్రి విద్యా నికేతన్ అమర్నాథ్ సిరి ఫంక్షన్ హాల్ దగ్గర నిర్వహించనున్నట్లు చెస్ అసోసియేషన్ కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొక్కిస దేవేందర్ గౌడ్, జూపాక ఉమామహేశ్వర్ లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనడానికి ఆసక్తిగల క్రీడాకారులు ఉదయము 9 గంటలకు గాయత్రీ విద్యా నికేతన్ స్కూల్లో తమ పేర్లను ఎంట్రీ ఫీజు రూ 100 చెల్లించి సకాలంలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీలలో పాల్గొని గెలుపొందిన విజేతలకు ఆరు బహుమతులు మరియు వివిధ కేటగిరీలలో ప్రత్యేక బహుమతులు అందజేస్తామని తెలిపారు. క్రీడాకారులు చెస్ బోర్డులు తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9515342207, 9989198432, 8096659481 ఫోన్ నెంబర్ లలో సంప్రదించాలని వారు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం

**-పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు**

**సూర్య మంథని**



కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలని టీపీసీసీ ప్రధాన కార్యద ర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో గురువారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహ క సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పిసిసి దాకా పార్టీ కార్యవర్గాలను ఏర్పాటు చేస్తుంద న్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయని, వేలాదిమం ది కార్యకర్తలకు పదవులు దక్కే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో మంథని మున్సిపల్, ముత్తారం మండలాలకు చెందిన మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షు లు, నామినేటెడ్ పదవుల ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, టీపీసీసీ పరిశీలకులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రెడ్, పండ్లు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రెడ్ మరియు అరటి పండ్లను గురువారం పంపిణీ చేశారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురికి ఉచిత కంటి వైద్య చికిత్స కొరకు రేకుర్తి హాస్పిటల్ కు పంపించి వారికి ఆపరేషన్లు చేయించారు. అనంతరం వారు కమాన్ పూర్ మండల కేంద్రానికి గురువారం రావడంతో బస్టాండ్ వద్ద కంటి ఆపరేషన్ చేసుకున్న వారందరికీ మత్స్యగిరి రాము బ్రెడ్ మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు, బోనాల వెంకటస్వామి , ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ తో పాటు మట్ట శంకర్ మల్లాల వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేప్, పాక్సో కేసులో నేరస్తునికి
# 17 సంవత్సరాల కఠిన కారగారా జైలు శిక్ష జరిమానా
### - పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్, ఏసిపి జి. కృష్ణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రేపు, ఫోక్సో కేసులో కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఇంగ్లీష్ టీచర్‌గా పనిచేసిన ఉపాధ్యాయుడు సాతూరి మధుకర్‌కు పెద్దపల్లి పాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి 17 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు ఒక లక్ష 50 వేల రూపాయల జరిమానా విధించినట్లు పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్, ఏసిపి జి కృష్ణలు తెలిపారు. డిసిపి కరుణాకర్, ఏసిపి కృష్ణ లు తెలిపిన వివరాల ప్రకారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 2013వ సంవత్సరంలో జెడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్లో 10వ తరగతి చదువుకుంటున్న సమయంలో అదే స్కూల్‌లో ఇంగ్లీష్ టీచర్‌గా పనిచేస్తున్న నేరస్తుడు సాతురి మధుకర్ పిర్యాదురాలుతో చాలాసార్లు అసభ్యంగా ప్రవర్తించేవాడని, ఆమెను బలవంతంగా శారీరకంగా లోపర్చుకొని ఫిర్యాదురాలను స్టాఫ్ రూమ్ నందు రాత్రి క్లాసులు అని స్కూలుకు పిలిపించి చాలాసార్లు శారీరకంగా అనుభవించినాడని ఫిర్యాదు చేసింది. ఇట్టి విషయం ఎవరికైనా చెబితే మీ అమ్మ నాన్నలను చంపేస్తానని బెదిరించినాడు, తరువాత ఫిర్యాదురాలు డిగ్రీ హనుమకొండలో చదువుతున్న సమయంలో ముద్దాయి మధుకర్ అక్కడికి కూడా వెళ్లి ఆమెను భయపెట్టించి శారీరకంగా వాడుకున్నాడు. అదే కాకుండా హనుమకొండలో తన ఫ్రెండు రూమ్ కూడా తీసుకెళ్లి అక్కడ కూడా ఆమెను శారీరకంగా వాడుకున్నాడు. అలా శారీరకంగా వాడుకుంటున్న సమయంలో ఆమెకు తెలియకుండా ఫోటోలు వీడియోలు తీసి తాను పిలిచినప్పుడల్లా ఫిర్యాదిరాలు రాకపోతే ఈ ఫోటోలు వీడియోలు అందరికీ పంపిస్తానని బెదిరించే వాడు. ఫిర్యాదురాలికి 2017 సంవత్సరంలో ధర్మారం మండలానికి చెందిన అబ్బాయితో వివాహం జరిగింది, ఫిర్యాదురాలికి వివాహం జరిగిన కూడా నేరస్తుడు సాతూరి మధుకర్ ఫిర్యాదురాలని వదిలిపెట్టకుండా ఆమెకు మెసేజ్‌లు పంపేవాడు. ఫిర్యాదురాలు నాకు పెళ్లి అయింది నన్ను వదిలిపెట్టు అని అన్నా కూడా నేరస్థుడు వినలేదు. నేరస్థుడు నీ యొక్క ఫోటోలు వీడియోలు నా దగ్గర ఉన్నాయి అని చెప్పి అట్టి అసభ్యకరంగా ఉన్న ఫోటోలు వీడియోలను నా భర్త ఫోన్‌కు పంపినాడు, అట్టి అసభ్యకర ఫోటోలు వీడియోలు చూసిన నా భర్త నన్ను తీసుకొని వచ్చి నా యొక్క తల్లిదండ్రుల వద్ద వదిలిపెట్టి పంచాయతీ పెట్టి నాకు విడాకులు ఇచ్చినాడు, అని ఫిర్యాదురాలు తనకు జరిగిన అన్యాయంపై నేరస్తుడు సాతూరి మధుకర్ పైనా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా అప్పటి కాల్వ శ్రీరాం ఎస్సై జాన్ పాషా కేసు నమోదు చేశారు. అప్పటి ఏసిపి సింధు శర్మ పరిశోధన ప్రారంభించి విచారణ చేసి నేరస్తుని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగింది, తదుపరి పెద్దపల్లి ఏసిపి అభిబ్ ఖాన్ నేర పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేయడం జరిగింది. పాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి ఆధ్వర్యంలో పెద్దపల్లి కోర్టులో విచారణ జరిగింది. జడ్జి సునీత ఇరువురి వాదనలు విని తదనంతరం నేరస్తుడు సాతూరి మధుకర్ నేరం చేసినట్లు ఋజువు కావడం వలన అతనికి 17 సంవత్సరాల కాలం కఠిన కారగారా జైలు శిక్షతో పాటు 1,50,000 రూపాయల జరిమానా విధించారు. నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్య పాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించారు. పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్, ఏసిపి జి.కృష్ణల పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సుల్తానాబాద్ సీఐ జి సుబ్బారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్. వెంకటేష్ ,కోర్ట్ కానిస్టేబుల్ పి శ్రీనివాస్, జి రవి, పి కోటేశ్వరరావులను రామగుండం సిపి అంబర్ కిషోర్ ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు తెలిపారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి
**- మండల వైద్యాధికారి సిందూజ**

**సూర్య-కథలాపూర్**



యువత మాదక ద్రవ్యాలకు లోనుకాకుండా దూరంగా ఉండాలని మండల వైద్యాధికారి సిందూజ సూచించారు. గురువారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంను నిర్వహించి మాట్లాడారు. యువత బంగారు భవిష్యత్తును మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని అంధ:కారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మారక ద్రవ్యం ఒక వ్యాసనమని, ఆల్కహాల్,కొకైన్,హెరైన్, నికోటిన్, స్టెరాయిడ్ వంటి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్, వైద్య సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు
**- భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు**
**- ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్**

**సూర్య ధర్మపురి**




యువత డ్రగ్స్ కు బానిసగా మారి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ధర్మపురి ఎస్సైఉదయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి పర్యవేక్షణలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల, ఆంగ్లో వేదిక్ పాఠశాల విద్యార్థులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పట్టణంలోని పటేల్ చౌరస్తా, గాంధీ చౌరస్తాల మీదుగా నంది కూడలి వరకు విద్యార్థులు కలిసి ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నంది కూడలి వద్ద విద్యార్థులు మానవ హారంగా ఏర్పడి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ బాలికల పాఠశాల, ఆంగ్లో వేదిక్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టాలి
**సూర్య పెగడపల్లి**




మాదకద్రవ్యాల దుర్వినియోగం అరికట్టే అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్ఐ ఇ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులతో కలసి గురువారం అంబేద్కర్ విగ్రహం నుంచి మోడల్ స్కూల్ వరకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కల్పించే ప్లకాడ్స్ పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. మత్తు వ్యసనం నేరాలకు దారితీస్తూ, విద్యార్థుల జీవితాలను పూర్తిగా నాశనం చేస్తుందన్నారు.యువత మేలుకొని ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరి వికాస్ పథకంతో గిరిజనుల అభివృద్ధి
**సూర్య,రాయికల్**



గిరి వికాస్ పథకంతో గిరిజనుల అబి, వృద్ధి సాధ్యం అవుతుందని గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఏం.రాజ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం లోని దావనపెల్లి గ్రామనికి జిల్లా సంబంధిత అధికారులు, మండల అధికారులు గిరి వికాస్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ గిరిజన ప్రజలకు అభివృధి కార్యక్రమాల గురించి దిశ నిర్దేశం చేశారు ఇట్టి కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఎస్ టీ మోర్చా ఉపాధ్యక్షులు హోపావత్ గంగాధర్,మండల ఏస్‌టీ మోర్చా అధ్యక్షులు Dr.బాణావత్ తిరుపతి నాయక్, గ్రామ తాజా మాజి సర్పంచ్ భూక్యా యమున రవీందర్, తాజా మాజి ఉప్ప సర్పంచ్ అపావత్ బిక్కు నాయక్, మాజి సర్పంచ్ రెబ్బాన్ మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు మలావత్ ప్రసాద్, బీజేపీ గ్రామ అధ్యక్షుడు భూక్యా బలరాం,బాణావత్ రవీందర్, కొమురెలి రాజు,మాలావత్ సురేష్, గ్రామ ప్రజలు,యువకులు గ్రామ పంచాయతీ సిబంది పాల్గొన్నారు.

## నూట ఎనబై కొబ్బరికాయలు వెంకన్న స్వామికి
**- మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభిమాని**

**సూర్య జగిత్యాల**





తన అభిమాన నాయకుడు ఎమ్మెల్యేగా గెలవడంతో మొక్కిన మొక్కు తీర్చుకున్నాడు అభిమాని. జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యేగా డాక్టర్ ఎం సంజయ్ కుమార్ రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందాలని జగిత్యాల మండలం అంబారిపేట గ్రామానికి చెందిన ఆది వెంకటేష్, 2023లో తన అభిమాన నాయకుడు గెలిస్తే 150 కొబ్బరికాయలు కొడతానని ఆ గ్రామ దైవం వెంకటేశ్వర స్వామిని మొక్కు కున్నాడు. గురువారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆయన అభిమాని వెంకటేష్ ఆలయం 160 మెట్లకు 150 కొబ్బరికాయలు కొట్టి ముక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాట్లాడుతూ అందరి ప్రేమ అభిమానం వల్లే వరుసగా రెండవసారి ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోడిసెల గంగాధర్, నారాయణ, బక్కన్న, తక్కురి మల్లేష్, వెంకటేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం దృష్ట్యా అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలి
**సూర్య కోరుట్ల రూరల్**




మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీఓ రామకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, బ్లీచింగ్, ఫినాయిలు చల్లడం చేయాలని అలాగే ఫాగింగ్ ప్రతిరోజు చేయాలని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే కార్యక్రమం త్వరగతిన చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృపాకర్, ఏపీవో మమత, టీఏలు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కూర్మాచలం ఉమా మహేష్ ఎన్నిక
**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల బీ.సీ న్యాయవాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ సూచన మేరకు నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ తెలిపారు. విద్యార్థి నేతగా, బీసీ సంక్షేమ సంఘంలో అంతేగాక 19 సంవత్సరాలుగా వివిధ సామాజిక ఉద్యమాల్లో పనిచేసిన న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ ను నియమించడం పట్ల జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ న్యాయవాద సమస్యల పరిష్కారానికి చొరవ చూపిస్తానని, సంఘ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## గ్లోబల్ వరల్డ్ రికార్డ్ సాధించిన రాజశేఖర్
**సూర్య పెగడపల్లి**




మండల కేంద్రానికి చెందిన క్యాస రాజశేఖర్ మార్షల్ ఆర్ట్స్‌లో గ్లోబల్ వరల్డ్ రికార్డు అవార్డు సాధించాడు. ఈనెల 22న బెంగళూరులో జి డబ్ల్యు ఆర్ బ్రూస్ లీ మార్షల్ ఆర్ట్స్ ఎడిషన్ ఫైవ్ పాయింట్ ఓ లో పాల్గొని ప్రతిభ కనబరిచినందుకు గ్లోబల్ వరల్డ్ రికార్డు అవార్డు అందుకున్నాడు.ఈ సందర్భంగా గురువారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాజశేఖర్‌ను అభినందించి, మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రోత్సహించారు. ఘనత సాధించినందుకు మండల నాయకులు పలువురు వర్షం వ్యక్తం చేస్తూ రాజశేఖర్ ను అభినందించారు.

### పర్యావరణాన్ని పరిరక్షించేందుకు

# ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి

### - నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్**

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు నగరంలో అధికారులతో కలిసి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యటించారు. నగర సుంధరీ కరణలో భాగంగా ప్రధాన రహదారులలో డివైడర్స్, మీడియమ్స్ తో పాటు నగరంలోని బస్టాండ్, తెంగాణ చౌక్, ఐబీ గెస్ట్ హౌజ్, కోర్ట్, మంచి ర్యాల్ చౌరస్తా, బొమ్మకల్ తదితర హైలాండ్ జంక్షన్లను తనిఖీ చేసి పరిశీలించారు. హైలాండ్ జంక్షన్లు మీడియమ్స్‌లలో కార్మీకులతో చెత్తను తొలగించి వేయడంతో పాటు కూడళ్ళ రేలింగ్ చుట్టు ఉన్న ఫ్లెక్సీలను తొలగించి వేశారు. అధికారులకు హైలాండ్ల సుంధరీకరణ కు సంబంధించి పలు ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు నగరంలోని మార్కెట్ రోడ్లలో ఇరు వైపుల ఉన్న ఫుట్ పాత్ ఎంక్రోజ్ మెంట్ల పై కొరడా జులుపించారు. ఫుట్ పాత్ మరియు రోడ్లను ఆక్రమించిన ఎంక్రోమెంట్లను డీఆర్ఎఫ్ అధికారులు సిబ్బందితో స్థానికంగా ఉండి తొల గించి వేశారు. ఆక్రమణలు, పరిశుభ్రతపై వ్యాపా రులకు సూచించారు. మరో వైపు మార్కెట్ మంచి నీటి రిజర్వాయర్ ను సందర్శించి తనిఖీ





చేశారు. రిజర్వాయర్ పరిసర ప్రాంతాలను పరిశీలించి...స్థానిక సిబ్బందిని మంచి నీటి సరఫరా తీరు, ట్యాంక్‌ల ఫిల్లింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజర్వాయర్ సిబ్బంది రిజిస్టర్లను తనిఖీ చేసి... వివరాల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... కరీంనగర్ నగరపాలక సంస్థ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతంగా కొనసీగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి రోజు ఇచ్చిన షెడ్యూల్డ్ ప్రకారం డివిజన్ల వారిగా కార్యక్రమాల ను విజయవంతంగా చేస్తున్నట్లు తెలిపారు. నగర సుంధరీకరణ లో భాగంగా నగరంలోని డివైడర్స్ మీడియమ్స్ తో పాటు హైలాండ్ జంక్షన్లలో కార్మీకులు చెత్తను శుభ్రం చేయాలన్నారు. అవి అందంగా కనిపించేలా డివైడర్లలో మొక్కలు ఏర్పాటు చేయాలని అన్ని హైలాండ్ జంక్షన్లలో గ్రీనరి మొక్కలు ఏర్పాటు చేసి... పొంటెన్లు నడిచేలా చర్యలు తీస్కోవాలని కోరారు. నగరం లోని వ్యాపార దుకాణాల యజమానులు నగర పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. మీ వ్యాపార దుకాణాల లో చెత్తకు రెండు బుట్టలు వాడి వాటిలో చెత్తను వేసి నగరపాలక సంస్థ స్వచ్ఛ్ ఆటోలకు అందించాలని కోరారు. మీ పరిసరాలలో చెత్తను వేయడం ద్వారా నగరం అపరిశుభ్రంగా మారుతుందని అన్నారు. ఎవరైన వ్యాపార దుకాణాల యజమానులు రోడ్లపై చెత్తను వేస్తే జరిమానా విధించాలని అధికా రులను ఆదేశించారు. మీ వ్యాపార దుకాణాల క్రయవిక్రయ కార్యక్రమాలను షాపుల పరిదిలోనే చేస్కోవాలని....ఫుట్ పాత్‌లు, రోడ్లను ఆక్రమించి వ్యాపారం చేస్తే నగరపాలక సంస్థ నిబంధన ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగర వ్యాప్తంగా రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమణలు ఎక్కడ ఉన్నా డీఆర్ఎఫ్, పారిశుధ్య అధికారులు, సిబ్బంది తొలగించాలని అన్నారు. నగరంలోని అన్ని ప్రధాన రహదారుల్లో రోడ్లు, ఫుట్ పాత్ ఎంక్రోజ్ మెంట్స్‌ను తొలగించాలని... ఉపేక్షిం చేది లేదని ఆదేశించారు. ఎవరైన ఎంక్రోజ్ చేసి వ్యాపారం చేస్తే వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇప్పటికే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించిం దని తెలిపారు. నగర ప్రజలు ఎవరు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకూడదని పూర్తిగా దాన్ని నిషేధించి పర్యావరణ పరిరక్షణకు సహకరించా లని సూచించారు. ప్లాస్టిక్ వాడకం మనవ మనుగడకు చాలా ప్రమాధకరమని సూచించారు. ప్లాస్టిక్ పై ప్రజలు సమరం చేయాలన్నారు. నగరపాలక సంస్థ ద్వారా ప్లాస్టిక్ నివారణ చర్యలో బాగంగ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి... ప్లాస్టిక్ వాడే వ్యాపారులకు జరిమానా విధిస్తామని తెలిపారు. నగర ప్రజలకు సమయానికి అను గుణంగా ఇంజనీరింగ్ అధికారులు మంచి నీటిని సరఫరా చేయాలని... త్రాగు నీటి విషయంలో ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు తీస్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, ఎన్విరాన్మెం టల్ ఇంజనీర్ స్వామీ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు

**సూర్య కరీంనగర్**

ఫుట్బాల్ విశ్వ క్రీడని మరియు ప్రపంచ వ్యాప్తం గా ప్రత్యేకత కల్గిన క్రీడగా ఖ్యాతిచెందినదని ముఖ్యంగా ఈ క్రీడలో పాల్గొనడానికి యువ కులు, విద్యార్థులు ఆసక్తి చూపుతారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠ శాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపి కైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి విద్యా ర్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఫుట్బాల్ అతి పురాతనమైన క్రీడా అని తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొని పెంపొందించుకొని విజయవకాశాలను మెరుగుప రచుకోవాలని సూచించారు విద్యార్థుల్లో విశ్వాసం



నింపడానికి, క్రీడల పట్ల దృష్టి మళ్లించడానికి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడే పోటీ లకు ఎంపిక చేస్తూ వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం గ్రామంలో గల ఫుట్బాల్ మైదానంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి అంతర్ జిల్లా బాలుర ఫుట్బాల్ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కె. రిషిరెడ్డి, 9వ తరగతి, జి. హేమంత్ జాదవ్, 10వ తరగతి, సబ్-జూనియర్ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా త్వరలో నిజామాబాద్లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా హర్షదాయకమని తెలుపుతూ విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి రాష్ట్ర స్థాయిలోను అఖండ విజయాలను నమోదు చేసి జాతీయ స్థాయిలోను ప్రతిభ చాటి విజయం సాధించాలని ముందస్తు శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ భూ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవములు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో జిల్లాలోనే విశేషంగా కొలువై నటువంటి శ్రీ భూ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవములు 26వ తేది గురువారం నుండి జూలై 4వ తేది శుక్రవారం వరకు తొమ్మిది రోజుల పాటు జరుగునని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉత్సవాల సందర్భంగా గురువారం 9 మంది భక్తులకు శ్రీ భూ వారాహి అమ్మవారి యొక్క మాలాధారణ చేసి దీక్షా స్వీకరణ చేయిం చడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీ భూ వారాహి అమ్మ వారి నవవిధ అభిషేకము తదుపరి అమ్మవారి మూల మంత్ర హెూమం, అమ్మవారి విశేష పుష్పార్చన, విశేషంగా ప్రతిష్టిం చబడినటువంటి శ్రీ చక్రమునకు కుంకుమార్చన నిర్వహించబడునని పేర్కొన్నారు. ఈ భూ వారాహి అమ్మవారిని దర్శనం చేసుకోవడం వల్ల సర్వ శత్రుభాధలు తొలుగుతా యని, భూ సంబంధము, కోర్టు సంబం ధమైన సమ స్యలన్ని కూడా తీరుతాయని అన్నారు. అదే విధంగా సం తానము లేనటువంటి



వారికి సంతానము కలుగుతుందని, వివాహం కాని వారికి వివాహమవు తుందని అన్నారు. కనుక భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు. వచ్చినటువంటి భక్తులకు అన్న ప్రసాదము వితరణ చేయబడునని, ఈ కార్యక్రమంలో భగవత్ భక్తులు అందరూ పాల్గొని శ్రీ వారాహి అమ్మవారి కృపా కటాక్ష వీక్షణములకు పాత్రులు కావలసిందిగా కోరారు.

## అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో భాగంగా ర్యాలీ

**సూర్య కరీంనగర్**




అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో భాగంగా సిద్ధార్థ హైస్కూల్, జ్యోతిరావు బాపుపూలే సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 250 మంది విద్యార్థులతో బొమ్మకల్ గ్రామా శివారులోని సిద్ధార్థ హైస్కూల్ నుండి బొమ్మకల్ లారీ అసోసియేష న్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సిఐ ఏ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రజల మధ్య అవగాహన పెంచడానికి, నివారణ చర్యలను ప్రోత్సహించడానికి, సహకారాన్ని బలోపేతం చేయడానికి ప్రపంచ జ్ఞాపకార్థం ర్యాలీని నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్ర మంలో యస్.ఐ.ఏ.లక్ష్మా రెడ్డి, సిబ్బంది అందరు పాల్గొన్నారు.

## ఎన్.సి.సి కమాండింగ్ అధికారిని సత్కరించిన పారమిత పాఠశాల

**సూర్య కరీంనగర్**



ాపారమిత పాఠశాల లోని ఎన్.సి.సి విభా గాన్ని 9 తెలంగాణ బెటాలియన్ ఎన్.సి.సి కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎ.కె. జయంత, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్ లను సత్కరించామని పారమిత పాఠశాల సీనియర్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. పారమిత పాఠశాల లోని ఎన్.సి.సి విభాగం 4 సంవత్సరాల పాటు వివిధ దశలుగా అభివృద్ధి చెందిన క్రమాన్ని, ఎన్.సి.సి కార్యక్రమాలను నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమా లను చేపట్టే విధానాన్ని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాల ఎన్.సి.సి విభాగానికి సలహాలు సూచనలు ఇచ్చిన లెఫ్టినెంట్ కల్నల్ ఎ.కె. జయంతను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ నేప ధ్యంలో పారమిత పాఠశాల ఎన్.సి.సి విభాగ అభివృద్ధికి సలహాలు సూచ నలు ఇచ్చిన కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎ.కె. జయంత, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్‌లను పారమిత పాఠశాలల అధి నేత డా. ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోదరావు ప్రధానోపా ధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్త శ్రీనాథ్, ఎన్.సి.సి. (ఎ.ఎన్. ఒ) బి. ప్రశాంత్, ఎక్సర్వీస్ మెన్ రమేశ్‌లు పాల్గొన్నారు.

## డి.ఎల్.ఎస్.ఎ.ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**సూర్య కరీంనగర్**



చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్యర్యంలో "మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం" నిర్వహించబడింది.ఈ సమావేశానికి పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు కల్వకుంట్ల ఆండా లు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో అథారిటీ సభ్యులు రంగయ్య పటేల్,కిరణ్ కుమార్, చంద్రప్రకాశ్ రెడ్డి,ఈశ్వర్, ప్యారలెల్ లీగల్ వాలం టీర్లు షమీమ్,సుజాత,రమేష్ పాల్గొని "మాదక ద్రవ్యాల వలన అనర్థాలు, "ఉచిత న్యాయ సేవలు పొందు విధానం" గురించి వివరించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగయ్య పటేల్ "మైనర్ విద్యార్థులు వాహనాలు నడపడం నేరమని,దానికి జువైనల్ కోర్టులలో శిక్షలు ఉంటాయని విద్యార్థు లు సిగరెట్లు,గుట్కాలు,గంజాయి, మద్యపానం లాంటి దురలవాట్లకు లోను కాకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించి,బంగారు భవిష్యత్తుకై బాటలు వేసుకోవాలని" సూచించారు. నలుమాచు చంద్రశేఖర్ పాఠశాల విద్యార్థు లు, సిబ్బంది చేత "మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ "చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కవిత,రజిత,సదయ్య,వినోద్ కుమార్, లక్ష్మీరాజ్యం,శ్రీనివాస్,ఇసాక్, కుమార్,రవీందర్,శ్రీహర్ష,సంతోష్ కుమార్, ప్రతిభారాణి, స్వర్ణలత, నలుమాచు చంద్రశేఖర్, అశోక్, మంజులా రాణి,అన్ని తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తే కఠిన చర్యలు

## - బాధ్యులపై క్రిమినల్ కేసులు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నిషేధిత జాబితాలోని సర్వే నెంబర్లలో గల భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, బాధ్యులపైన అధికారులపై కేసులు నమోదు చేయిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే రిజిస్ట్రేషన్లు జరపాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుండి పంపించిన ప్రతి నిషేధిత జాబితా సర్వే నెంబర్లను క్రోడీకరించి సమగ్ర జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములు, ప్రభుత్వ స్థలాలు రిజిస్ట్రేషన్ చేయడం వల్ల కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో సందర్శించి విచారించిన తర్వాతే గ్రామాల్లో ఇండ్లను,



భూములను మ్యూటేషన్ చేయాలని ఆదేశించారు. ఉన్న స్థలం కంటే ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయడం, తప్పుడు ధృవీకరణ పత్రాలు పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేస్తే చర్యలు తప్పవని అన్నారు. గిఫ్ట్ మ్యుటేషన్ చేసినప్పుడు కుటుంబ సభ్యుల అందరి సమ్మతి తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కరీంనగర్ చుట్టుపక్కల ఉన్న గ్రామాల పరిధిలో రిజిస్ట్రేషన్ల పట్ల జాగ్రత్తతో వ్యవహరించాలని, తప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఇష్టం వచ్చిన రీతిలో పంచాయతీ సెక్రటరీలు నిబంధన లకు విరు ద్ధంగా ఇంటి నెంబర్లు కేటాయిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భూభారతి సదస్సు లలో వచ్చిన దరఖాస్తులను రెండు రోజుల్లోగా ఆన్లైన్ పూర్తి చేయాలని తెలిపారు. దరఖాస్తు క్లోజ్ చేస్తే సంబంధిత అర్జీదారుకు సవివరమైన సమాచారం ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇంటికి ఇసుక సరఫరాకు సంబం ధించి టోకెన్ జారీలో తేదీ, సమయం ఖచ్చితం గా తెలియ జేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సమయంలో ఖచ్చితంగా లింక్ డాక్యుమెంట్లను, హద్దులను పరిశీలించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేస్తే నిబంధనల ప్రకారం బాధ్యులపై క్రిమినల్ చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను నమోదు అయిన రిజిస్ట్రేషన్ సంబంధిత క్రిమినల్ కేసుల గురించి వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# రాచపల్లి పెద్ద చెరువు భూములు కబ్జా

## - పట్టించుకోని అధికార యంత్రాంగం

**సూర్య, ఇల్లందకుంట**

రాచపల్లి గ్రామంలో ఉన్నటువంటి పెద్ద చెరువును అనేక మంది కబ్జారాయుల్లు కబ్జా చేసుకుంటూ పొలాలుగా మారుస్తున్నారని, ఎలాగైనా వారి నుండి మా పెద్ద చెరువును కాపాడాలని చిన్న సన్న కారు రైతులు తహసిల్దార్ రాణికి వినతి పత్రం అందజేశారు. ఈ చెరువు అంతా రెవెన్యూ రికార్డు ప్రకారం 645 సర్వే నంబర్లో 125 ఎకరాల 33 గుంటలు ఉందని, ఈ చెరువు కింద సన్న చిన్నకారు రైతులు సుమారు 200 ఎకరాలు ఇంతకు ముందు రెండు పంటలు సాగు చేసుకునేవారని, కబ్జారాయుల్లు ఇట్లా కబ్జా చేసుకుంటూ పోతే చెరువులో బావులలో నీరు దొరకక ఒక పంట కూడా పండట్లేదని సన్న చిన్న కారు రైతులు ఆవేదన చెందుతున్నారు. చెరువులో ఉన్న మట్టిని ప్రోక్లైన్లర్లు, ట్రాక్టర్ల ద్వారా తరలించి పొలం మల్ల లాగా చేసుకుంటూ ఒడ్డు పోసుకుంటున్నారని ఇది ఆరోపణ కాదని నిజంగా జరుగుతుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాల ముందు నుండి ఇటువంటి కబ్జాలు జరుగుతున్నా కూడా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని సన్నా చిన్నకారు రైతులు, గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అట్లాగే పెద్ద చెరువు పై ఆధారపడి జీవనోపాధి కోసం రోజు రోజు చెరువు కుచించకపోవడం వల్ల జీవనోపాధి పోతుందని మత్స్యకారుల



కుటుంబాలు కూడా ఆందోళన చెందుతున్నారు. మొత్తం 125 ఎకరాల 33 గుంటలతో విశాలంగా ఉండే పెద్ద చెరువును సర్వే జరిపించి కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ మా పెద్ద చెరువును ఎలాగైనా రక్షించాలని సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి చేయాలి

## - అదనపు కలెక్టర్ డి. వేణు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనం అవుతుందని, డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి వేణు అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని డీసీపీ పి. కరుణాకర్ తో కలిసి అదనపు కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూయువత మాదకద్రవ్యాలకు అలవాటు పడితే వారి భవిష్యత్తుతో పాటు, దేశ భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని అన్నారు. సరదా కోసం తీసుకునే మాదకద్రవ్యాలు జీవితానికి భారీ నష్టాన్ని కలిగిస్తాయని తెలిపారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు సమాజంలో వ్యక్తి యొక్క గౌరవం కూడా దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. మాదకద్రవ్యాలు సేవించిన, కలిగి ఉన్న చట్ట ప్రకారం నేరం అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లను ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి



గజ్జి కృష్ణా, జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా రవాణా అధికారి రంగారావు, సిఐలు ప్రవీణ్, అనిల్ కుమార్, ఎస్సైలు లక్ష్మణరావు, మల్లేష్, ఎక్సైజ్ శాఖ అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

## - 98 రోజుల ఆదాయం రూ. 71,53,190/-

**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోని హుండీలను విప్పి లెక్కింపగా రూ. 71, 53,190/- సమకూరినట్లు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. మార్చి 21 నుండి జూన్ 26 వరకు 98 రోజులకు గాను ఈ ఆదాయం సమకూరగా 68 గ్రాముల మిశ్రమ బంగారం, 7.400 గ్రాముల మిశ్రమ వెండి, 32 విదేశీ నోట్లు సమకూరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ సహాయ కమిషనర్ సుప్రియ, ధర్మకర్తలు. ఏదలాపురం మహేందర్, బొల్లారం పోచయ్య, గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, స్థంబంకాడి గణేష్, ఓజ్జల సౌజన్య నరేందర్, సూపరిండెంట్ ద్యావల్ల కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, తిరుమల సేవా గ్రూప్, లక్షెట్టిపేట సేవకులు, ఇతరులు పాల్గొన్నారు.

# దుర్గాభవానీ అమ్మవారికి పుదీనా మాలల అలంకరణ

## - విశేష హారతులు, ప్రత్యేక పూజలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా తొలిరోజు అయిన గురువారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని పుదీనా మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యం తోనే డ్రగ్స్, గంజాయి నిర్మూలన.

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జండా ఊపి ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీ మున్సిపల్ పార్క్ నుండి మినీ స్టడియం వరకు నిర్వహించడం జరిగింది. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి,యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత బానిస కావద్దు- బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ యువతకు సూచించారు. అందరు భాగస్వామ్యం తోనే డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యపడుతుందని ఎస్పీ అన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ కళాబృందం జిల్లా లో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు అమ్మడం, సేవించడం రెండు నేరమని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని వివిధ శాఖల అధికారులతో కలిసికట్టుగా పని చేసి డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చడం జరుగుతుందని అన్నారు.

# అర్హులకు అందని ఇందిరమ్మ ఇండ్లు

## - కమిషన్లు ఇచ్చిన వారికే జాబితాలో పేరు - మాజీ ఎమ్మెల్యే : రసమయి బాలకిషన్

**సూర్య - మానకొండూర్ :**
మానకొండూర్ మండల కేంద్రంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తోపాటు బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, పార్టీ శ్రేణులు,కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రసమయి బాలకిషన్ మాట్లాడుతూ మేము శాంతియుతంగా ధర్నా చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు వచ్చి మా ధర్నాను భగ్నం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్ర పన్నారన్నారు.ఎన్నికలకు ముందు అర్హులైన అందరికీ ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పారు కానీ గెలిచాక మాట మార్చారన్నారు.నియోజకవర్గంలో మొత్తం సుమారు 40 వేల మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని నియోజకవర్గంలో పేదలకు కాకుండా కమిషన్లు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు అమ్ముకున్నారని తెలిపారు.నేను దలితుడ్ని మంత్రి పదవి ఇవ్వాలని అడుక్కుంటున్న కమిషన్ల నారాయణకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో దళితులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. గ్రామసభలు పెట్టి అర్హులైన వారికి ఇచ్చామని ప్రజలకు చెప్పే ధైర్యం కాంగ్రెస్ నాయకులకు ఉందా అన్నారు.ఊటూరు లో ఇసుక క్వారీ నడిపించి దొంగతనంగా ఇసుక అమ్ముకుంటున్నారని ఆరోపించారు.రాబోయే



రోజుల్లో మీరు ఇచ్చిన హామీలకు ప్రజలకు చేరేవరకు ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని రసమయి అన్నారు.ఈ ధర్నాలో నాయకులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, శాతరాజు యాదగిరి, రావుల రమేష్,సిద్ధం వేణు,పిట్టల మధు,ఎరుకల శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

# ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మితే కఠిన చర్యలు

## - ఎరువుల దుకాణాలను తనిఖీ ఏ డి ఏ

**సూర్య, హుజురాబాద్**
రైతులకు కావలసిన ఎరువులను ఎరువుల దుకాణ యజమానులు ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హుజురాబాద్ ఏ డి ఏ గుండా సునీత అన్నారు. గురువారం హుజురాబాద్ ప్రాంతంలో పలు ఎరువుల దుకాణాలను ఆమె తనఖీ చేశారు. సిర్సపల్లి, ధర్మరాజుపల్లి, కందుగుల, చెల్పూర్ గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వానాకాలము సీజన్ కి సంబంధించి ఎరువుల విత్తనాల పురుగు మందుల నిల్వలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీలర్లు కాలం చెల్లిన విత్తనాలు, పురుగు మందులు, నిషేధిత పురుగు



మందులు అమ్మకూడదని అన్నారు. తమ రికార్డులు ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ స్టాక్ రిజిస్టర్లను రోజు వారిగా రాయాలని అన్నారు. పిఓఎస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు చేయాలని, భౌతికనిల్వలు పిఓఎస్ మిషన్ లోని నిలువలతో తప్పక సరిచూసుకోవాలని సూచించినారు. షాపు యొక్క మెయిన్ బోర్డు పైన డోర్ నెంబర్ , లైసెన్స్ యొక్క వివరాలు తప్పక పొందుపరచాలన్నారు. అధీకృత లైసెన్సులు లేకుండా వ్యాపారం చేయకూడదని, రెన్యువల్ చేయించుకొనుటకు తగినంత ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విత్తన ఎరువులు క్రిమిసంహారక మందులకు స్టాక్ బోర్డులు విడివిడిగా ఏర్పాటు చేసి ప్రదర్శించాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విడివిడిగా పొందుపరచుకోవాలన్నారు. ప్రతిరోజు స్టాక్ బోర్డ్ ను ఏ రోజుకారోజు క్రయవిక్రయాలను బట్టి సరి చేసుకోవాలని తెలిపారు. విత్తనాలు విక్రయించేటప్పుడు రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వలన్నారు. ఈ తనిఖీల్లో హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి చాడ భూమి రెడ్డి పాల్గొన్నారు.



# డ్రాయింగ్ పోటీలలో ప్రథమ స్థానంలో వాణి నికేతన్ విద్యార్థిని

**సూర్య,ఇల్లంతకుంట**
మాదకద్రవ్యాల నివారణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో గోకులకొండ హారిక ప్రథమ స్థానంలో నిలిచింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన హారిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ మహేష్ బి గితే చేతుల మీదుగా అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా హారిక కు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్, పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీ నిధులతోపాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# నిత్యవసర వస్తువుల వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**
మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూలి పని చేసుకుని నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు, పిల్లలకు టవల్స్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు .పడకంటి శ్రీనివాస్ రత్నమాల వారి యొక్క షష్టిపూర్తి సందర్భంగా ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.



# కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశానికి నష్టం

## - సిపిఎం

**సూర్య, హుజురాబాద్**
కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశానికి నష్టం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిపిఎం నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదానికి వంత పాడుతున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఇరాన్ పై ఇజ్రాయిల్ చేస్తున్న ఏకపక్ష దాడులను ఖండించకుండా మౌనం పాటిస్తున్నారని అన్నారు. అమెరికా యుద్ధ విమానాలతో ఇరాన్ పై దాడి చేయడం పశ్చిమాసియా దేశాలలో అగ్రరాజ్య ఆధిపత్యాన్ని చలాయించాలని చూడడం, యుద్ధంతో ప్రజల ప్రాణాలు తీస్తూ, ఆర్థిక అస్థిరతను కల్పిస్తూ, విధ్వంసం సృష్టిస్తూ, మళ్లీ తన వల్లనే ఇరుదేశాలలో శాంతిని కోల్పోనని ట్రంపు చేస్తున్న తప్పుడు ప్రచారానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యం ఏమిటని అన్నారు. భారత్, పాకిస్తాన్ దేశాల అంతర్గత విషయాల మధ్యలో కూడా చొరబడి ఇదే రకమైన నీతిని ప్రదర్శించారని ప్రశ్నించారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి, తర్వాత అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు అంతకంటే ఘోరంగా ఎమర్జెన్సీని తలపిస్తూ తన పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇందిరా గాంధీ ప్రభుత్వానికి పట్టిన గతే పట్టక తప్పదని అన్నారు. మోడీ ప్రభుత్వం తన అధికారాన్ని కాపాడుకునేందుకు, ప్రశ్నించే గొంతులను నొక్కి వేస్తూ, పత్రికా విలేకరులను, రచయితలను, మేధావులను జైల్లో వేస్తూ, నిర్బంధిస్తూ, ప్రజా పోరాటాలను అణిచివేస్తూ, ప్రకృతి సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం కార్పొరేట్ శక్తులకు విదేశీ, స్వదేశీ బడా పెట్టుబడుదారులకు కట్టబెడుతూ, అధికారమే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ బిజెపి పరిపాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కదిరే రమేష్, రాచపల్లి సారయ్య, శంకర్, రత్నాకర్, చిరంజీవి, రఘు, చాగర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై వ్యాస రచనలో లక్ష్మీ ప్రసన్నకు ప్రథమ బహుమతి

**సూర్య, హుజురాబాద్**
అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలకు నిర్వహించిన మండల స్థాయి వ్యాస రచన పోటీలో హుజురాబాద్ జిల్లా పరిషత్ సెకండరి బాలికల పాఠశాల విద్యార్థిని లక్ష్మీ ప్రసన్నకు ప్రథమ బహుమతి లభించింది. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమీషనర్ గౌస్ అలాంల నుండి ప్రసన్న బహుమతి అందుకుంది. ప్రసన్నకు బహుమతి రావడం పట్ల పాఠశాల హెచ్ఎం తిరుమల, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# ఏ ఐ వై ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం.

## - నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్.

**సూర్య చిగురుమామిడి**
చిగురుమామిడి మండలంలోని ముసుకు రాజిరెడ్డి స్మారక భవనంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు మాట్లాడుతూ ఎంతోమంది యువతీ యువకులు ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతిన్నారని, వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్ ఆరోపించారు. గురువారం రోజున అఖిల భారత యువజన సమాఖ్య. ఏఐవైఎఫ్ చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలలో ఏఐవైఎఫ్ శాఖల కమిటీలు వేయడానికి, మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవనంలో ఏఐవైఎఫ్ మండల నాయకుడు చెంచల రవి అధ్యక్షతన జరిగింది.సమావేశమునకు ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్ల పెల్లి యుగేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య నిరంతరం నిరుద్యోగ సమస్యపై,ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పన కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎన్నో హామీలు ఇచ్చి మరిచిపోయిందని,ఏటా కోటి ఉద్యోగాల మాట నీటి మూటల అయ్యాయని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వంలో హెూంశాఖ సహాయ మంత్రిగా ఉండి కూడా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏ ఒక్క పరిశ్రమలు కూడా ఈ ప్రాంతానికి తెచ్చిన పాపాన పోలేదని యుగేందర్ ఆరోపించారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా నిరుద్యోగాన్ని రూపుమాపడానికి గత ప్రభుత్వం కంటి తుడుపు చర్యలుగా కొన్ని ఉద్యోగాలు కల్పించినప్పటికీ ఇంకా లక్షలాదిమంది నిరుద్యోగులు ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఉందని, రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువకులందరికీ అందించాలని, అర్హులైన వారికి కాకుండా ఇతరులకు అందిస్తే ఏఐవైఎఫ్ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వంపై పోరాడుతుందని యుగేందర్ అన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు చెంచల రవి ,పి.వెంకటేష్, లక్కిరెడ్డి సురేందర్ రెడ్డి,చెప్యాల శ్రీనివాస్, పైడిపల్లి శశి కుమార్, సిహెచ్.హరీష్ చారి,రాజు,తిరుపతి,శ్రీశైలం,జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎం.ఈ.ఓను వెంటనే సస్పెండ్ చేయాలి

## - ఆర్డీఓకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుల వినతి

**సూర్య మంథని రూరల్**

మంథని ఎం.ఈ.ఓ పైనచర్యలు తీసుకోవాలని మంథని ఆర్డీవోకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ వినతి జిల్లా అధ్యక్షులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,గొర్రెంకల సురేష్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై పన్నెండు రోజులు గడుస్తున్నప్పటికి కూడా ఇప్పటివరకు ఎంఈఓ ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలను గాని మరియు బుక్ స్టాల్‌ను గాని తనిఖీలు చేసిన దాఖలాలు లేవని అన్నారు.అలాగే మంథనిలో అనుమతి లేని బుక్ స్టాల్‌లు విచ్చలవిడిగా అధిక రేట్లకు పుస్తకాలు అమ్ముతున్నారని వాటిపై ఎంఈఓ చర్యలు తీసుకోవడం లేదని, ప్రైవేట్



స్కూల్ యాజమాన్యాలు మరియు బుక్ స్టాల్ యాజమాన్యాలు కుమ్మక్కై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలు మరియు నోటుబుక్కులను విక్రయిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఏ బుక్ స్టాల్ పేరు చెపితే ఆ బుక్ స్టాల్ లో మాత్రమే పుస్తకాలు కొనాలనే నిబంధన పెట్టినప్పటికీని ఎంఈఓ చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎప్పటికైనా ఎంఈఓ వెంటనే అనుమతి లేని బుక్ స్టాల్స్ ను మరియు అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లను తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థులతోకలిసి ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ పాల్గొన్నారు.

## స్వశక్తి సంఘాల సభ్యులు ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళ స్వశక్తి సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి ఆయా యూనిట్లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, అందుకోసం మహిళ సంఘాలకు బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి,గ్రామ సంఘం తదితర రుణాలు, ఇతర సబ్సిడీ రుణాలను అందివ్వడం జరుగుతుందని జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత అన్నారు. జగిత్యాల రూరల్ అర్బన్ మండలాల్లోని ఆయా గ్రామాల మహిళసంఘాల సభ్యులు జగిత్యాల పట్టణంలో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్న వివిధ యూనిట్లను గురువారం సందర్శించడం జరిగింది.మోతే గ్రామంకి చెందిన పలువురు సభ్యులు జగిత్యాలలో ఏర్పాటు చేసుకున్న యూనిట్లు గడియారం వద్ద గల మార్కెట్ లో ఉన్న రాజవ్వ అటుకులు, టీ హొటల్,ముకుందా రేడిమెడ్ మేన్స్ వేర్, మహాలక్ష్మి లేడిస్ మేన్స్ వేర్ మరియు రూరల్ మండలం సోమన్ పల్లి గ్రామానికి చెందిన సభ్యురాలు ఏర్పాటు చేసిన సునీతా భ్యూటీ పార్లర్ తదితర యూనిట్ల ను సందర్శించి యూనిట్ల ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సెర్ప్ సిబ్బంది మహిళ సంఘాల ఆర్థికాభివృద్ధి కోసం పాటుపడటం జరుగుతుందని,ఆయా గ్రామాల్లో ఉన్న గ్రామ సంఘాల వారు, విఓఏలు ఇలా యూనిట్లను ఏర్పాటు చేయించి ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు పూర్తి చేయాలానీ అన్నారు. జిల్లా నాన్ ఫామ్ ఎపియం కోల. చక్రవర్తి, మండల ఎపియం వోదెల. గంగాధర్, సీ.సీ.బి.రవీందర్, మోతే గ్రామ సంఘం అధ్యక్షురాలు లత, వి.ఓ.ఏ. మమత, జానీత ఆయా యూనిట్ల సభ్యురాళ్లు ఉన్నారు.

## పద్మశాలి సేవా సంఘంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల లయన్స్ క్లబ్ ద్వారా పద్మశాలి సేవా సంఘంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 110 మంది కంటి వ్యాధిగ్రస్తులు హాజరుకాగా లయన్స్ క్లబ్ రేకుర్తి హాస్పిటల్ టెక్నీషియన్ పరీక్షించి 62 మందిని ఆపరేషన్ అవసరం ఉన్నదని గుర్తించి వారిని ఉచిత రవాణా ద్వారా రేకుర్తి హాస్పిటల్ కు మోతె బిందు (కంటి శుక్లాలు)శస్త్ర చికిత్స ఆపరేషన్ గురించి తీసుకువెళ్లడం జరిగింది. వీరికి లయన్స్ క్లబ్ రేకుర్తి హాస్పిటల్‌లో ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి వారికి మందులు కళ్లద్దాలు ఇవ్వడం జరుగుతుందని అలాగే వచ్చే నెల 24 గురువారం రోజున మరొక ఉచిత క్యాంపు నిర్వహించడం జరుగుతుందని జగిత్యాల పట్టణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ జి ఆర్, కార్యదర్శి గాదాసు రాజేందర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వద్లగట్ట శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, లయన్ చాప్టర్ సభ్యులు శ్రీరాముల సుదర్శన్ పాల్గొన్నారు. ఇట్టి శిబిరంకు ప్రోగ్రాం చైర్ పర్సన్‌గా కే గంగారెడ్డి చల్లా గోవర్ధన్ రెడ్డి, శ్రీరాముల సుదర్శన్ వ్యవహరించారు. దోపటి దేవదాస్, సామల్ల శ్రీహరి, ఆనుమల్ల విలాస్, కట్ల శ్రీనివాస్, ముల్లె రాజ్ కుమార్, ఏ కిరణ్ రావు, మెన్నేని ప్రభాకర్ రావు, ఆయిల్నేని వెంకటేశ్వర రావు, ఎల్లాల రాజేందర్ రెడ్డి, ఇతర లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

**సూర్య పెగడపల్లి**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బీజేపీ నాయకులు అన్నారు. మండలంలోని అయితుపల్లి, నంచర్ల, దోమలకుంట గ్రామాల లోని రామాలయం హనుమాన్ బీరప్ప దేవాలయాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు ఒక మొక్క నాటాలన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులు, కాలుష్యం పెరుగుదల, గ్లోబల్ వార్మింగ్ నుండి భూమి మీద నివసించే జీవ వైవిధ్యాన్ని కాపాడం కోసం మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి మొక్కలు నాటడం, వాటిని రక్షించడం ప్రతి ఒక్కరి భాద్యత అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్రిపల్లి సత్యం, పర్యావరణ పరిరక్షణ అభియాన్ కన్వీనర్ గంగుల కొమురెల్లి,తోడేటి గట్టయ్య, కోట మల్లేశం, తడగొండ అంజి, బల్కం కుమారస్వామి,కాకల సతీష్,జక్కుల హరీష్, కూన సాగర్, బూత్ అధ్యక్షులు నిఖిల్ గౌడ్,కూన కుమార్,రాయుడు, కలికోట లక్ష్మణ్,వడియాల ప్రశాంత్,కూన రాములు,లింగమూర్తి, కాకల సతీష్,బోడపట్ల చారి, తిరుపతి, బల్ల అభిలాష్,జిట్టవేణి స్వామి, రేశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల శ్రేయస్సు - సంక్షేమానికి సంస్థ పెద్దపీట

### - రెస్ట్ హాల్ ప్రారంభించిన జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగుల శ్రేయస్సు - సంక్షేమానికి సంస్థ పెద్దపీట వేస్తుందని ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. అందులో భాగంగానే... ఆర్జీ-2 లోని వకీల్ పల్లి గని ఉద్యోగుల సౌకర్యార్థం గని ఆవరణలో 18 లక్షల రూపాయలతో సర్వాంగ సుందరంగా నిర్మించిన రెస్ట్ హాల్ ను ఆర్జీ-2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జిఎం రాముడు, వకీల్ పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, సివిల్ డిజిఎం ధనంజయ, డీజీఎం ఐఇ మురలీకృష్ణ, డిజియం సుజన్ మెహ్రా, వర్క్ షాప్ డిజిఎం రాంరెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, గని మేనేజర్ రవి కిరణ్, సంక్షేమ అధికారి నరేష్, గుర్తింపు సంఘం నాయకులు రాజరత్నం, సామ్ సన్, ఎల్.ప్రకాష్, ఫిట్ సెక్రటరీ బొంత రాజు, గని ఉద్యోగులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలో గురువారం మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు ఎస్సై సత్యనారాయణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జండా గద్దె నిర్మాణానికి భూమి పూజ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల రూరల్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మల్యాల జీవన్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు దాసరి సతీష్,సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 07న గ్రామ గ్రామాన జండా గద్దలు నిర్మించాలని కోరారు.అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం కోసం భారతదేశంలో సామాజానికి సేవ చేయడం కోసమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, మరో పోరాటానికి శ్రీకారం చుట్టబోతున్నారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలువాల లక్ష్మణ్, దుమల రాజేష్,మల్యాల పెద్దిరాజాం,కలల లచ్చం,నక్క వంశీ, ఒడ్డెమ్ శ్రవణ్, దగుల యోగేందర్,నక్క విష్ణు,నక్క అభి, చందు, రిషి, తదితరులు పాల్గొన్నారు.

## మేల్కొండి..మత్తుకు బానిస కావద్దు

### - మాదకద్రవ్యాల నిర్మూలనలో మేము సైతం అని పాల్గొన్న విద్యార్థులు

**సూర్య,రాయికల్**



వినోదం కోసం డగ్స్‌కి బానిస అయితే భవిష్యత్తు లేదని మేల్కొండి మత్తుకు బానిస కావద్దు అంటూ మండలంలోని రామాజీపేట గ్రామ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని కోరుతూ గ్రామంలోని పురవీధుల గుండా గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ హనుమాన్ దేవాలయం వద్ద మానవహారంగా ఏర్పడి మాదకద్రవ్యాలను సేవిస్తే శరీరక, మానసిక ఆనారోగ్యానికి గురవుతారని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు మేము సైతం పాటుపడుతామని పాఠశాల విద్యార్థులు నినాదించడాన్ని గ్రామ ప్రజలు, అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, స్నేహలత ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం రమేష్ విజయ్ కుమార్ రమ కిరణ్ జ్యోతి యశోద రమేష్, నరేష్, సుమలత, పద్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల నిర్మూలన అవగాహన ర్యాలీ

**సూర్య కొడిమ్యాల**




కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం రోజున విద్యార్థులు, అధ్యాపకులు కలిసి మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీని కళాశాల ఆవరణంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఏం. ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించగా అంబేద్కర్ చౌంస్తా వరకు వెళ్లి మానవహారం నిర్వహించి మత్తుకదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఇంచార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజంలో అనేక సమస్యలకు, నేరాలకు మూలం మత్తు మత్తుపదార్థాలని, విద్యార్థులు మత్తుపదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సందీప్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.తిరుపతి,కళాశాల యాంటి డ్రగ్ కమిటీ సభ్యులు సిహెచ్. నర్సయ్య, బి. భాస్కర్, అధ్యాపకులు బాల కృష్ణారెడ్డి, జయశీల, అనిల్ కుమార్, సుమన్, శ్యాం కుమార్, దీక్షిత, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-1 ప్రాజెక్ట్ మేనేజర్‌గా పాపయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ మేనేజర్‌గా పాపయ్య నియమితులయ్యారు. గురువారం ఆయన విధులలో చేరారు. అడ్రియాల గని నుండి పదోన్నతిపై బదిలీ అయి ఓసీపీ-1 ప్రాజెక్ట్‌కు మేనేజర్‌గా బదిలీ అయ్యారు.

# మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు..!

## - టూటౌన్ సీఐ నక్క ప్రసాద్

**సూర్య, సెంటినరీ కాలనీ**



మాదక ద్రవ్యాలకు అలవాటు పడి ఉజ్వలమైన భవిష్యత్తును యువత నాశనం చేసుకోవద్దని గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాద్ అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం కమాన్పూర్ క్రాస్ రోడ్డు నుండి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కమాన్పూర్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని, నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు మార్గ నిర్దేశం చూపించే దిక్సూచి అన్నారు. నేటి యువత చేతిలోనే రేపటి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. చెడు మార్గాల వైపు చూడకుండా మంచి మార్గాన్ని ఎన్నుకుని సమాజం మెచ్చే పౌరులుగా ప్రతి ఒక్కరు తయారు కావాలన్నారు. వ్యసనాలకు బానిసలు కాకుండా.. ఎవరైన వ్యసనపరులు ఉంటే వారికి మంచి మార్గాన్ని నిర్దేశించాలని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ మాదక ద్రవ్యాల నిర్మూలన చైతన్య ర్యాలీలో కమాన్పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాద్, ఎస్ఐ -2 రవళి, కమాన్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమాన్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి ఎల్.ఈ.డీ విద్యుత్ బల్బులు అందజేత

### - లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి గ్రామంలో విద్యుత్ స్తంబాలకు అమర్చే 100 విద్యుత్ ఎల్ఈడీ బల్బులతో పాటు హోల్డర్లను లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో గురువారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి అందచేశారు. విద్యుత్ బల్బులను ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల సౌకర్యార్థం రాత్రి వేళల్లో వీధుల్లో బల్బులు లేకుండా చీకటితో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగవద్దనే ఉద్దేశ్యంతో గ్రామ పంచాయతీకి ఈ విద్యుత్ ఎల్ఈడీ బల్బులను అందజేసినట్లు తెలిపారు. అలాగే సాధ్యమైన మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో మరికొన్ని గ్రామ పంచాయతీలకు కూడా విద్యుత్ ఎల్ఈడీ బల్బులను, హోల్డర్లను అందించే ప్రయత్నం తమ లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సభ్యులు మచ్చగిరి రాము, జబ్బర్ ఖాన్, చొప్పరి సంతోష్, రెబల్ రాజులతో పాటు కారోబార్ బర్ల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

### - విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### - జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జ్ స్వప్నారాణి

**సూర్య, జూలపల్లి**

మాదకద్రవ్యాలైన మద్యం, పొగాకు, గుట్కా, గంజాయి తదితరాలను వినియోగిస్తే జీవితం నాశనమవుతుందని, ప్రతిఒక్కరూ వాటికి దూరంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి స్వప్నారాణి అన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పెద్దాపూర్ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,చెడు అలవాట్లకు బానిసలై జీవితాన్ని పాడుచేసుకోవద్దని,తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకుని చదువులకు పంపిస్తుంటారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయరాదని, ఎవరూ చెడు అలవాట్ల జోలికి పోకుండా చదువుపై దృష్టి సారించాలని అప్పుడే భవిష్యత్తు బాగుంటుందని మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అమ్మాయిలకు రక్షణ కల్పించే ఫోక్సో చట్టం,గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం మొదలైనవాటిపై అవగాహన కల్పించారు. మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపవద్దని చదువులపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ యుం.డి షాదుల్, ఎస్సై సనత్ రెడ్డి, న్యాయవాదులు ఉద్దండ నవీన్ కుమార్,బర్ల రమేష్ ,ర్యాకం జాన్సీ రాణి, సంకీర్తన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అత్యాచారం కేసులో పదేళ్ల జైలు శిక్ష

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని శివాజీ నగర్ కు చెందిన ఓ మతిస్థిమితం లేని అమ్మాయిపై అదే ప్రాంతానికి చెందిన ఆకుల గట్టయ్య అనే వ్యక్తి అత్యాచారం చేయడంతో అతనికి గురువారం ఇక్కడి అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు టి.శ్రీనివాస్ రావు 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు పోలీసుల తెలిపారు. 2019 లో నిందితుడు గట్టయ్య సదరు మతిస్థిమితం లేని యువతిని లొంగదీసుకుని ఆమె పై పలు పర్యాయాలు అత్యాచారం చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. మతిస్థిమితం లేని ఆ యువతి కి కడుపునొప్పి రావడంతో వైద్యులు సిటీ స్కానింగ్ చేయమని చెప్పడంతో అందులో 15 వారాల నాలుగు రోజుల గర్భవతి అని తెలింది. దీంతో ఆ యువతి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్ నమోదుచేసి దర్యాప్తు నివేదిక కోర్టులో దాఖలు చేశారు. కోర్టు లైజన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ కొత్తకొండ శంకర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ.జ్యోతి రెడ్డి, ఏ.రాములు ఆధ్వర్యంలో అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టు లో సాక్షులను విచారించగా నేరం రుజువైంది. దీంతో న్యాయమూర్తి నిందితునికి పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.రెండు వేల జరిమానా విధించారు. నిందితుడికి శిక్ష పడడానికి కోర్టుకు పూర్తిస్థాయిలో సహకరించిన పోలీసులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అభినందించారు.



## మాజీ సర్పంచ్ తండ్రి మృతి...పలువురు నాయకుల పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తండ్రి కొండు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆర్జీ–3 ఏఐటీయూసీ సెక్రటరీ ఏం. ఆర్.సీ రెడ్డి, ఓసీపీ–2 హెడ్ ఓవర్ మెన్ బత్తుల రమేష్, స్థానిక నాయకులు వేముల రాజు, రాంనగర్ కుమ్మరి ఓదేలు, అమరగొండ శ్రీనివాస్, ఆకుల రమేష్ తదితరులు కరీంనగర్ లో వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## సుల్తాన్‌పూర్ లో ఘనంగా పెద్దమ్మ బోనాలు

**సూర్య, ఎలిగేడు**

ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు గురువారం పెద్దమ్మ, పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. బోనాల ఎత్తుకొని మంగళహారతులతో తరలివెళ్లి ఆరాధ్య దేవతలకు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ముద్రవేణి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ముద్ర వేణి మహేష్ ,సభ్యులు కొమరయ్య, రాములు, రవి, రాజు, ముద్రవేణి సతీష్, ఆలయ కమిటీ క్యాషియర్, లక్ష్మణ్, ముదిరాజ్ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## మంథని మున్సిపల్ కమిషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన సిహెచ్. వెంకన్న

**సూర్య, మంథని**



మంథని మున్సిపల్ కమిషనర్‌గా సిహెచ్ వెంకన్న గురువారం బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారి ఆదేశానుసారం నూతన మంథని మున్సిపల్ కమిషనర్ గా సిహెచ్. వెంకన్న బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాట్లా డుతూ, పట్టణ ప్రజల అందరి సహకారముతో మున్సిపల్ ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. మం థని మున్సిపల్ వార్డులలో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, నీటి సప్లై వంటి సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని, వాటిని పరిష్కారం కొరకు తక్షణమే చర్యలు తీసుకోబడునని ఆయన పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు అన్నారు. మంథనిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శీను బాబుకు కమాన్ పూర్ మండలం పెంచికల పేట చెందిన నూనెటి మల్లికార్జున్ యాదవ్ అరుణాచలేశ్వర స్వామి ప్రసాదం అంద జేశారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శీను బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు.

## కేజీ వీల్స్ తో రోడ్లపైకి వస్తే చర్యలు

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

కేజీ వీల్స్ తో వాహనాలను నడుపుతూ రోడ్లపైకి వస్తే చర్యలు తీసుకుంటా మని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. రోడ్లపై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేధించామని, అలా నడపడం వల్ల రోడ్లు డ్యామేజీ అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన, సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని అలాంటి రోడ్లపై కేజీ వీల్స్ వాహనాలతో వెళ్లడం ద్వారా రోడ్లన్నీ ధ్వంసం అవడంతోపాటు, గుంతలు ఏర్పడడం వల్ల తరచూ ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని తెలిపారు. కేజీ వీల్స్ ట్రాక్టర్ తో రోడ్లపై ప్రయాణిస్తూ మొదటిసారిగా దొరికితే 5000 రూపాయలు, రెండవసారి పదివేల రూపా యల జరిమానా, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా తో పాటు మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థులచే మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన ర్యాలీ

**సూర్య, మంథని రూరల్**



మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామం పరిధిలో ఉన్న మేరీ మీడియట్రిక్స్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులచే గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రయోజనాల గురించి సభ నిర్వహించి,విద్యార్థులకు అవగాహన కల్పించారు.సే నో టు డ్రగ్స్ అని నినాదంతో పెద్ద ఎత్తున విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేరీ మీడియట్రిక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సుని సెబాస్టియన్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళుతున్న ఫారెస్ట్ మేనేజర్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**


మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మందమర్రి ఏరియాలో ఫారెస్ట్ మేనేజర్ గా విధులు నిర్వహించి బదిలీ పై కొత్తగూడెం వెళ్తున్న ఆర్.రమణారెడ్డి ని జీఎం జి.దేవేందర్, అధికారులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు.



# 'ఖని' ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

## - మహిళ గర్భసంచి నుంచి రెండు కిలోల కణితి తొలగింపు

**సూర్య-గోదావరిఖని:** పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గురువారం ఓ మహిళకు వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కుందారం గ్రామానికి చెందిన ఓ మహిళ కొంత కాలంగా కడుపునొప్పి, తీవ్ర రక్తస్రావంతో బాధపడుతుంది. నెల రోజుల క్రితం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చూపించుకోగా, ఆమెను పరీక్షించిన వైద్యులు వెంటనే ఇన్ పేషెంట్ గా అడ్మిట్ చేసుకొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆమెకు కేవలం మూడు గ్రాముల రక్తం మాత్రమే ఉండడంతో ఆమె పరిస్థితి విషమంగా మారిన విషయాన్ని తెలుసుకున్న వైద్యులు గుండె, కిడ్నీల పై ప్రభావం పడే అవకాశం ఉన్న విషయాన్ని ముందుగానే గుర్తించి ఆమెకు వైద్యం అందించారు. మూడు బాటిళ్ల రక్తాన్ని ఎక్కించి ఆమెకు మెరుగైన వైద్యం అందించారు. గర్భసంచిలోని కణితి లో క్యాన్సర్ లక్షణాలు లేవని నిర్ధారించుకున్న వైద్యులు ఆపరేషన్ చేయడానికి సిద్ధమయ్యారు. గురువారం సదరు పేషెంట్ కు గైనిక్ హెచ్ఓడి డాక్టర్ శ్రీదేవి నేతృత్వంలో వైద్య బృందం విజయవంతంగా ఆపరేషన్ చేసి రెండు కిలోల



కణితిని వెలికి తీశారు. విజయవంతంగా ఆపరేషన్ చేసిన డాక్టర్స్ టీం ను జీజీహెచ్ సూపరింటెండెంట్ దయాళ్ సింగ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్, ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ రాజు అభినందించారు. కార్పొరేట్ తరహాలో మెరుగైన ఆపరేషన్లు, వైద్య సేవలు అందిస్తున్న జీజీహెచ్ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ కోరారు. గోదావరిఖని సర్కార్ వైద్యం పేదలకు వరంలా మారిందని చెప్పుకోవచ్చు.

### ప్రాఫిట్ షూ కంపెనీ ఆధ్వర్యంలో 10 తరగతి మెరిట్ స్టూడెంట్స్‌కి

# ఆత్మీయ ప్రోత్సాహక చిరు సత్కారం

**సూర్య కరీంనగర్** కరీంనగర్ పట్టణంలో తెలంగాణ చౌక్ , ప్రాఫిట్ షూ కంపెని ఆధ్వర్యంలో విజయవాడ కంపెని చైర్మన్, మేనేజింగ్ డైరెక్ట్ ర్ బి.ఎస్.కొటేశ్వరరావు ఆదేశాలు మేరకు 10 వ తరగతి 2024- 2025 సంవత్సరం గాను మండలం స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానములలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ పట్టణ ప్రాఫిట్ షూ షాప్ మేనేజర్ జి. ప్రభాకర్ చిరు సత్కారం చేశారు.ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ సునీల్ రావు ముఖ్య అధితిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాఫిట్ షూ కంపెని వారు చాలా మంచి కార్యక్రమం నిర్వహించారని,అందుకు అభినందనలు తెలిపారు. అలానే ప్రభుత్వ పాఠశాలలో మెరిట్ సాధిస్తున్నారు అంటే ప్రవేట్ పాఠశాలలాకి



ధీటుగా విద్యార్థుల వుంటున్నారు అంటే అందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అనేకమంది ఉన్నతమైన స్థానాలలో వున్నారన్నారు. విద్యార్థుల అందరూ ఏ ప్రలోబాలకు లొంగకుండా తమ లక్ష్యాన్ని సాధించేవరకు పట్టు వదలకుండా చదువు కుంటూ ప్రయత్నం చేయాలనీ అన్నారు. ముఖ్యంగా పిల్లలకు తల్లితండ్రులు యొక్క భయం ఉండాలని, అప్పుడే సమాజంలో బాధ్యత పరంగా జీవించగలరని అన్నారు. విద్యార్థుల విషయం తల్లితండ్రులు అందరూ రాకపోకలలో ఒక కంట కనిపెడుతూ ఉండాలన్నారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రాఫిట్ షూ షాప్ మేనేజర్ మాట్లాడుతూ మా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆదేశాలు మేరకు ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతిలో బాగా చదివి, ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించే విధంగా మా కంపెనీ పేరు మీద మొట్టమొదటి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.అలానే రాభోయే కాలంలో మా చైర్మన్ ఆదేశాలు మేరకు ఇంకా ఇంకా అనేక కార్యక్రమాలు చేస్తామని తెలియజేసారు. అలానే మండలంలో మెరిట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,స్టూడెంట్స్,తల్లితండ్రులు, కరీంనగర్ పట్టణ ప్రాఫిట్ షూ షాప్ సిబ్బంది పాల్గొన్నారు.



## మాన్విత జ్ఞాపకార్థం స్కూల్ బ్యాగులు పంపిణీ

**సూర్య, చొప్పదండి** చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామస్తులు ఉదారం శ్రీనివాస్ కూతురు "ఉదారం మాన్విత" జ్ఞాపకార్థం గుమ్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి మాన్విత తండ్రి ఉదారం శ్రీనివాస్ స్కూలు బ్యాగులు అందచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ప్రభుత్వం నుండి బుక్స్,స్కూల్ యూనిఫామ్ అందించడం జరుగుతుందన్నారు.మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉదారం కనకచారి. బీసావేని రాజశేఖర్ గౌడ్,మెండె కొమురయ్య, ఇజ్జగిరి శ్రీనివాస్, కోట ప్రకాష్, టీచర్స్ సదాశివ,మధు, శ్రీలత పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్** మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూలి పని చేసుకుని నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, పిల్లలకు టవల్స్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు .పడకంటి శ్రీనివాస్ రత్నమాల వారి యొక్క షష్టిపూర్తి సందర్భంగా ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలి

**సూర్య, హుజురాబాద్** ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా అమలు పరచాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో విద్యార్థి యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేస్తున్నాయని అన్నారు. అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు తీరు మార్చుకోకపోతే అఖిలపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు టేకుల శ్రావణ్, కొలుగూరి సూర్య కిరణ్, పర్లపల్లి నాగరాజు, కర్ర శ్రీధర్ రెడ్డి, పంజాల రేవంత్, గండు ప్రశాంత్ యాదవ్, ఆలేటి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9 నుంచి హమాలి వర్కర్స్ సమ్మె

**సూర్య, వీణవంక** జులై 9 తేదిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం హమాలి వర్కర్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు తీసుకున్నట్లు గురువారం వీణవంక మండలం చల్లూరు లో సమ్మె బుక్లెట్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ.... హమాలి వర్కర్స్ కి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని అన్నారు. దీన్ని నిరసిస్తూ జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని జాతీయ కార్మిక సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, స్వాతంత్ర ఫెడరేషన్లు పిలుపు ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు హమాలి యూనియన్ నాయకులు గుంపుల సంపత్, ఎండి. ఖమ్రుద్దీన్, సదయ్య, కుమార్, సల్ మోహన్, గుంపుల సంపత్, బండ రాజ్ కుమార్‌పాల్గొన్నారు.



## విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - 'ఖని' ఏసీపీ మడత రమేష్

**సూర్య-గోదావరిఖని:** విద్యార్థులు, యువత పెడదారి పట్టకుండా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ కోరారు. గంజాయి, మద్యం, సిగరెట్, బీడీ, గుట్కా వంటివి తీసుకోవడం వల్ల క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని, వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఏసీపీ గంజాయి, డ్రగ్స్ వినియోగం వలన కలిగే నష్టాలను పై అవగాహనా కల్పించారు. అనంతరం విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రమాణం చేశారు. గాంధీ చౌక్ లో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ గా ప్రకటించిందని చెప్పారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మరో మారు సూచించారు. డ్రగ్స్ కు, గంజాయి కి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న ప్రజలు వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని కోరారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడే 'ఐ యామ్ యాంటీ డ్రగ్ సోల్జర్' అంటూ ఏసీపీ, సీఐ, ఎస్ఐ లు, విద్యార్థులు, యువత డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఫోటో పాయింట్ వద్ద ఫోటోలు దిగడం కనిపించింది. ఇంకా ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బోనాల రాజేశ్వర్ రావు గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు 50 కిలోల బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ** రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన మల్లంపల్లి రాయమల్లు, కటికలపెల్లి సారక్క ల ఇరు కుటుంబాలకు ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఒక్క కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వనం రామచందర్ రావు, రామగిరి మండల అధ్యక్షుడు రోడ్డ బాపు, గ్రామ శాఖ అధ్యక్షుడు తోగరి చంద్రయ్య, యూత్ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్, సీనియర్ నాయకులు అడ్డూరి ప్రవీణ్, పోట్ల శ్రీనివాస్, వేముల సత్యం, కరుపాక సదానందం, ఈరగోణి రాజు, రామిండ్ల మనోహర్, రామిండ్ల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నపేటలో రైతు భరోసా సంబరాలు

### - సి ఏం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్


**సూర్య గంభీరావుపేట** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ రైతు భరోసా నిధులను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గంభీరావుపేట మండలం లింగన్నపేటలో రైతు వేదిక వద్ద రైతులు పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి మండల యూత్ అధ్యక్షుడు గంగి స్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్యాక్స్ డైరెక్టర్లు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశం

## - ఉద్యోగుల సమస్యలపై కీలక చర్చలు

**సూర్య కరీంనగర్**

నాంపల్లి లోని టీఎన్జీవో కేంద్ర సంఘం భవనంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు జిల్లాల నుండి వచ్చిన టీఎన్జీవో నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ %–% "రాష్ట్రంలోని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ద్వారా ఉద్యోగుల వేతనాల్లో నుండి రికవరీ చేసిన కాంట్రిబ్యూషన్ గత 13 నెలలుగా వారి ఖాతాల్లో. ప్రభుత్వం జమ చేయకపోవడం పై ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని" తెలిపారు. అలాగే హాస్టల్ వెల్ఫేర్ శాఖ ఉద్యోగుల పదోన్నతులు తక్షణమే చేపట్టాలని, పంచాయతీ కార్యదర్శులపై ఉన్న అధిక పని ఒత్తిడిని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర సంఘాన్ని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు కీలక అంశాలు



చర్చించబడ్డాయి. గ్రామ పరిపాలన అధికారుల పోస్టింగ్‌లకు సంబంధించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులను క్లియర్ చేయడంలో చూపిన చొరవకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర సంఘం తరపున మరియు జిల్లా టీఎన్జీవోల పక్షాన హృదయపుర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సభ్యులకు కేంద్ర సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అదే సమావేశంలో, కరీంనగర్ జిల్లా తరపున ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ కి 50,000 రూపాయలను కరీంనగర్ జిల్లా ఉద్యోగుల సభ్యత్వ రుసుముగా అందజేయడం జరిగింది. ఇది జిల్లా నుండి వచ్చిన సమిష్టి సంఘీభావానికి నిలువెత్తు నిదర్శనంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలపై వివిధ అంశాలు చర్చించబడ్డాయి. తగిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రతినిధులంతా కోరారు. దానికి రాష్ట్ర కార్యవర్గం సానుకూలంగా స్పందించి ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు నాగుల నరసింహస్వామి కార్యదర్శి రాగి శ్రీనివాస్ నాయకులు ఉపాధ్యాయుల చంద్రశేఖర్ గూడ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలి

**సూర్య, హుజురాబాద్**



ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా అమలు పరచాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో విద్యార్థి యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేస్తున్నాయని అన్నారు. అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు తీరు మార్చుకోకపోతే అఖిలపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు టేకుల శ్రావణ్, కొలుగూరి సూర్య కిరణ్, పర్లపల్లి నాగరాజు, కర్ర శ్రీధర్ రెడ్డి, పంజాల రేవంత్, గండు ప్రశాంత్ యాదవ్, ఆలేటి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9 నుంచి హమాలి వర్కర్స్ సమ్మె

**సూర్య, వీణవంక**



జులై 9 తేదిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం హమాలి వర్కర్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు తీసుకున్నట్లు గురువారం వీణవంక మండలం చల్లూరు లో సమ్మె బుక్లెట్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ.... హమాలి వర్కర్స్ కి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని అన్నారు. దీన్ని నిరసిస్తూ జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని జాతీయ కార్మిక సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, స్వాతంత్ర ఫెడరేషన్లు పిలుపు ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హమాలి యూనియన్ నాయకులు గుంపుల సంపత్, ఎండి. ఖమ్రుద్దీన్, సదయ్య, కుమార్, సల్ మోహన్, గుంపుల సంపత్, బండ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి 1.75కోట్ల నిధులు మంజూరు

**- వివిధ గ్రామాలకు 19ఓపెన్ జిమ్ లు మంజూరు**

**- పంచాయతీరాజ్ శాఖ ఏఈ నిరంజన్ రెడ్డి వెల్లడి**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాలకు 19జిమ్ లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పంచాయతీరాజ్ శాఖ ఏఈ మరియాల నిరంజన్ రెడ్డి,టీఎస్ ఈడబ్ల్యు ఐడిసి ఏఈ సత్యనారా యణ రావు తెలిపారు. గురువారం ఏఈ నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మండలంలోని కొండాపూర్, గాగిరెడ్డిపల్లె, గునుకులపల్లె, ఓగులాపూర్, సీతారాంపూర్,లంబాడిపల్లె, ఉల్లంపల్లి, ముల్కనూర్ గ్రామాలకు ఓపెన్ జిమ్ లు మంజూరు అయినట్లు చెప్పారు. చిగురు మామిడికి,చిన్న ముల్కనూర్, బొమ్మనపల్లి, నవాబుపేట, రామంచ గ్రామా ల్లో మహిళా సంఘాలకు భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఒక్కో ఓపెన్ జిమ్ కు 5లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చేయగా,ఒక్కో మహిళా సంఘం భవనానికి 16లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. మంజూరైన ఓపెన్ జిమ్ పనులను,మహిళా సంఘం భవనాల పనులను త్వరలోనే ప్రారంభిస్తామని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. టీఎస్ ఈడబ్ల్యు ఐడిసి ఏఈ సత్యనారాయణ రావు మాట్లాడుతూ మండలంలోని సుందరగిరి, రేకొండ, చిగురుమామిడి, ఇందుర్తి, నవాబుపేట,బొమ్మనపల్లి, ముల్కనూర్, రామంచ,ముది మాణిక్యం గ్రామాల్లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు 9జిమ్ లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఒక్కో ఓపెన్ జిమ్ కు 5లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. పాఠశాలల్లో త్వరలోనే ఓపెన్ జిమ్ ల నిర్మాణానికి పనులు ప్రారంభిస్తామని ఏఈ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి ఓపెన్ జిమ్‌ల నిర్మాణంతోపాటు మహిళా సంఘాలకు నిధులు కేటాయించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు,విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## యువకుడి ఆత్మహత్య

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ అఖిలేష్ అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. తల్లితండ్రుల వివరాల ప్రకారం బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంట్లోనే ఉంటున్న అఖిలేష్ కాలేజ్ కి సరిగా వెళ్లకుండా జల్సాలకు అలువాటుపడి గతంలో తన స్నేహితుల దగ్గర ఇష్టం వచ్చినట్లు డబ్బులు తీసుకున్నాడని, అవి కూడా మేమే తీర్చామని, మళ్లీ వారి మాట వినకుండా మరల స్నేహితుల దగ్గర డబ్బులు తీసుకోవడం, లోన్ ఆప్స్ లో కూడా డబ్బులు తీసుకున్నాడనే అనుమానం ఉందని, అవి తీర్చడానికి మార్గం లేక వారిని డబ్బులు అడగలేక తీవ్ర ఒత్తిడికి గురై ఈనెల 26న ఉదయం 5:00 గంటలకి ఇంట్లోని దూలానికి చీరతో ఉరివేసుకొని మరణించినాడని తండ్రి గుత్తికొండ రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఇల్లందకుంట పోలీసులు తెలిపారు.

## చొప్పదండిలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పోలీస్ స్టేషన్‌లో ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం) జరుపుకునే దృష్ట్యా రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే ప్రభుత్వ నిబద్ధతకు కొనసాగింపుగా చొప్పదండి పోలీస్ వారి ఆద్వర్యంలో గురు వారం భారీ ర్యాలీ నిర్వహించారు. చొప్పదండి పట్టణంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు, యువకులు,రెవెన్యూ శాఖ, మండలపరిషత్ శాఖ,విద్యాశాఖ ఉద్యోగుల సహకారంతో మాధక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన పరివర్తన ర్యాలి నిర్వహించారు. ర్యాలీ అనంతరం చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి మాధక ద్రవ్యాల నియంత్రన కోసం విద్యార్థులతో,యువకులతో ప్రార్థన చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు విద్యార్థులు, యువకులు, చెడు వ్యసనాలకు దురంగా ఉండాలని,మత్తు పదార్థాలకు బానిస కాకుడదని ,మంచి ఆలోచనలతో, మంచి నడవడిక తో,జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచిం చారు. కార్యక్రమములో ఎస్ ఐ నరేష్ రెడ్డి,ఎంపీడీఓ, ,అన్ని స్కూల్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## .కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంలో చిత్తశుద్ధితో పని చేయాలి

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంలో చిత్తశుద్ధితో పని చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. రామగిరి మండలంలోని సత్య ఫంక్షన్ హాల్ లో పాలకుర్తి, కమాన్ పూర్, రామగిరి మండలాల సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, టిపిసిసి పరిశీలకులు సంగీతం శ్రీనివాస్ లు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పాలకుర్తి,కమాన్ పూర్,రామగిరి మండలాలకు చెందిన మండల అధ్యక్షులు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు మరియు నామినేటెడ్ పదవుల ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తుందని, పార్టీ సంస్థాగత నిర్మాణంలో చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. త్వరలోనే స్థానిక ఎన్నికలు జరగబోతున్నాయని, వేలాది మంది కార్యకర్తలకు పదవులు దక్కే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్ళాలనీ సూచించారు.

## విద్యుత్ షాక్ తో రెండు గొర్రెలు మృతి

**- బాధితులను ఆదుకోవాలంటున్న గ్రామస్తులు**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పెద్ది నాగరాజు,పెద్ది అనిల్ అనే గొర్రెల కాపారులు గురువారం మధ్యాహ్నం గొర్లను పొలాల్లో గడ్డి మేపుతుండగా కురిసిన వర్షానికి విద్యుత్ ఘాతంతో మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు రోధిస్తూ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పొలంలో మేస్తుండగా కరెంటు ట్రాన్స్ఫార్మర్ కొంచెం దూరంలో ఉండగానే కరెంట్ షాక్ తో మృతి చెందినట్లు తెలిపారు. దాదాపు 30వేల రూపాయల విలువ చేసేగొర్రెలను కోల్పోయామని రోదిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## డయేరియా వ్యాప్తి అరికట్టడం అందరి బాధ్యత

**సూర్య, హుజురాబాద్**

డయేరియా వ్యాధి వ్యాప్తిని అరికట్టడం అందరి బాధ్యత అని, దీనిపై అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని చెల్పూర్ ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మధుకర్ అన్నారు. గురువారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో డయేరియా వ్యాధి వ్యాప్తి పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డయేరియా వ్యాధి వ్యాప్తికి కారణాలు ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని, కలుషితమైన నీటిని వాడడం వల్ల వ్యాధి వ్యాప్తి చెందుతుందని అన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కలుషితం లేని నీటిని తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశు భ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కే. కనకయ్య, ఎంపిఓ సాగి సతీష్ కుమార్, డాక్టర్ జరీనా, ఎంఈఓ బి. శ్రీనివాస్, వినయ్, సత్యం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

